వాడపల్లి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో దేవస్థానం అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకు రూ.80 లక్షలతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అక్టోబరు 21 నుంచి 29 వరకు జరిగే ఈ ఉత్సవాలకు సుమారు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఒకటిన్నర లక్షల ప్రసాదం లడ్డూల తయారీ, భక్తులంతా అన్నప్రసాదం స్వీకరించేలా అదనపు కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. బస్సుల సౌకర్యానికి ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దేవస్థానం డీసీ చక్రధరరావు ఉత్సవాల నిర్వహణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉత్సవాల రోజుల్లో వర్చువల్ సేవలైన అష్టోత్తర పూజలు, కల్యాణం కార్యక్రమాలు రద్దు చేసినట్లు తెలిపారు. వివరాలకు 08855 271888లో సంప్రదించవచ్చని అన్నారు.

క్యూలైన్లను పరిశీలిస్తున్న డీసీ చక్రధరరావు

కుంచె.. కనువిందు

కాకినాడలో ఆదివారం జరిగిన చిత్రకళా ప్రదర్శనలో పలువురు చిత్రకారులు సృజన విందు పంచారు. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పల్లె అందాలు కళ్లకు కట్టాయి.

- న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

భవనం లేక బయటే వల అల్లుకుంటున్న మత్స్యకారులు

చిక్కుల వల.. సౌకర్యాలు ఎలా?

న్యూస్‌టుడే, సభినేటిపల్లి

మత్స్య సంపదకు జిల్లాలో పెట్టిందిపేరు అంతర్వేది తీరం. విశాఖపట్నం నుంచి నెల్లూరు జిల్లా వరకు పలువురు మత్స్యకారులు ఇక్కడకు వచ్చి వేట సాగిస్తుంటారు. ఇచ్చట మినీ ఫిషింగ్ హార్బర్‌లో సౌకర్యాల లేమితో గంగపుత్రులు అవస్థ పడుతున్నారు. అంతర్వేదిలో 2016-19 మధ్యకాలంలో నాటి తెదేపా ప్రభుత్వం రూ.32 కోట్లతో మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టింది. చేపలు వేలం పెట్టుకోవడానికి ఒక గది, వర్క్‌షాప్, పరిపాలన భవనం, మరుగుదొడ్లు, ప్లాట్‌ఫాం, రోడ్డుతో భారీ భవనం నిర్మించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం హార్బర్‌లో ఒక్క పనీ చేపట్టలేదు.

ఇవీ సమస్యలు

వసతి లేక మత్స్యకారులు వలలు ఆరుబయటే అల్లుకోవలసి వస్తోంది. విద్యుత్తు సదుపాయం లేక సెల్ కూడా ఛార్జింగ్ పెట్టుకునే పరిస్థితి లేదు. కొళాయి కనెక్షన్ లేక ప్రతి రోజూ రూ.200 చొప్పున తాగునీటికే మత్స్యకారులు ఖర్చు పెడుతున్నారు. విషయాన్ని మత్స్యశాఖ ఏడీ హర్షవర్ధన్ వద్ద ప్రస్తావించగా.. వైకాపా ప్రభుత్వంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లామన్నారు.

సొంత గూటికి రిజిస్ట్రేషన్ సేవలు

గ్రామ సచివాలయాల్లోనే అన్ని రకాల రిజిస్ట్రేషన్ సేవలు.. భూములు అమ్మినా, కొన్నా రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగనక్కర్లే అంటూ నాటి వైకాపా ప్రభుత్వం ఊదరగొట్టింది. క్షేత్రస్థాయిలో చూస్తే.. సచివాలయాల్లో సౌకర్యాల లేమితో రిజిస్ట్రేషన్లు సరిగా జరగక కక్షిదారులు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి చక్కదిద్దే చర్యలు చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను నిలుపుదల చేస్తూ జీవో విడుదల చేయడంతో భూ క్రయ, విక్రయదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లోని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అంటూ నాటి వైకాపా ప్రభుత్వం చెప్పినా కక్షిదారులు ఎక్కువమంది రిజిస్ట్రేషన్లకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకే వచ్చేవారు. యూజర్లు, లాగిన్లు ఇచ్చినా కేవలం సేల్, గిఫ్ట్, మార్టగేజ్, వీలునామాల్లో కొన్ని సేవలు మాత్రమే సచివాలయాల్లో అందుబాటులో ఉండేవి.

కాకినాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

బలవంతంగా రుద్దాలని..

సాధారణంగా రిజిస్ట్రార్ కార్యాలయంలో వంద రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. వైకాపా హయాంలో అధికారుల ఒత్తిడి కారణంగా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కాకుండా కేవలం సచివాలయాల్లోనే బలవంతంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టేవారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులే ఆయా సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టేవారు.

- తగిన సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది చెప్పినా కొన్నిచోట్ల ఉన్నతాధికారులు పట్టించుకోలేదు.
- ఈకేవైసీకి ఉపయోగించే ప్రత్యేక మంత్రా డివైజ్, ఫొటో తీసేందుకు వెబ్ కెమెరాలు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అంతగా ఉపకరించడం లేదని రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొరపెట్టుకునేవారు.
- అవసరమైన స్కానర్, హైస్పీడ్ నెట్ అందుబాటులో లేక రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో తీవ్ర జాప్యంతో క్రయ, విక్రయదారులు ఇబ్బందులు పడ్డారు.
- కొన్ని సేవల పరంగా సచివాలయ సిబ్బందికి అంతగా అవగాహన లేకపోవడంతో తిరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలని సూచించేవారు.
- సచివాలయాల వారీగా యూజర్ కోడ్‌లు ఇచ్చి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలు పెట్టినా డాక్యుమెంట్‌లో స్థలం, వారసత్వపు హక్కులకు సంబంధించిన పద ప్రయోగంలో ఏమాత్రం తప్పులు దొర్లినా సరిచేసుకునేందుకు రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందన్న సందేహంతో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు పలువురు వెనకడుగు వేశారు.

ఈ లోపాలన్నీ గుర్తించిన కూటమి ప్రభుత్వం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేయడంతో రిజిస్ట్రేషన్ల కార్యాలయాలు మళ్లీ కళకళలాడుతున్నాయి.

- వైకాపా విధానాలతో కక్షిదారులకు అవస్థలు
- కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ఊరట

గతంలో ఇదీ పరిస్థితి..

జిల్లా	రిజిస్ట్రేషన్లకు ఎంపిక చేసిన సచివాలయాలు	సచివాలయాల పరిధి గ్రామాలు	జరిగిన రిజిస్ట్రేషన్లు
కాకినాడ	105	123	228
అంబేడ్కర్ కోనసీమ	50	53	176
తూర్పు గోదావరి	43	44	726

చారిత్రక నగరిలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు

నేడు ప్రారంభించనున్న సీఎం సతీమణి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 27 ఏళ్లగా విద్య, వైద్యం తదితర రంగాల్లో సేవలందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ చారిత్రక నగరంలోనూ వాటిని ఆరంభించనుంది. గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ సహకారంతో రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ ట్రస్టు సేవలు నిర్వహించాలని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిర్ణయించారు. బ్లడ్ బ్యాంకుతో పాటు మొబైల్ మెడికల్ యూనిట్‌ను సోమవారం ఆమె ప్రారంభించనున్నారు.

-ఈనాడు, రాజమహేంద్రవరం

ప్రారంభానికి సిద్ధమైన రక్తనిధి కేంద్రం

రక్తనిధి సేవలు

ట్రస్ట్ రక్తనిధి కేంద్రాల ద్వారా తలసీమియా, నిరుపేదలకు 8.1 లక్షల మందికి సేవలు అందించామని ప్రతినిధులు తెలిపారు. ఇప్పటి వరకు 13,542 వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. నగరంలోని ప్రకాశ్ నగర్ రౌండ్ పార్కు సమీపంలో బ్లడ్ బ్యాంక్ సెంటర్(రక్తనిధి కేంద్రం) సిద్ధం చేశారు. ఇక్కడ రక్త సేకరణతో అత్యవసర పరిస్థితుల్లో సమకూర్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రంలో డబ్ల్యూబీసీ, పీఆర్‌బీసీ, ఆర్‌డీపీ, ఎఫ్ఎఫ్‌పీ, ఎస్‌డీపీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయి.

సంచార వైద్యానికి ఆరోగ్య రథం

రాజమహేంద్రవరం పరిసరాలతోపాటు మారుమూల గ్రామాల్లో మొబైల్ మెడికల్ యూనిట్(ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవని రథం)తో సేవలందించనున్నారు. వారంలో అయిదు రోజులపాటు గ్రామాల్లో సేవలందిస్తారు. గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తారు. ఇందుకుగాను ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో ఇప్పటికి దాదాపు 60 గ్రామాలు గుర్తించినట్లు ఆ సంస్థ వైద్య విభాగం ప్రతినిధులు తెలిపారు. వీటి ద్వారా రోజుకు కనీసం 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ట్రస్ట్ ద్వారా మందులు అందిస్తామన్నారు.

నారా భువనేశ్వరి పర్యటన సాగేదిలా..

సీఎం సతీమణి నారా భువనేశ్వరి ఉదయం రాజమహేంద్రవరం చేరుకుని 10.30 గంటలకు బ్లడ్ బ్యాంకును ప్రారంభించి మీడియా, వైద్యులతో వేర్వేరుగా సమావేశమవుతారు. అనంతరం 11.30 గంటలకు కొంతమూరులో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్యరథం ప్రారంభించనున్నారు. అక్కడే మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి రోడ్డు మార్గంలో విజయవాడ చేరుకుంటారు.

చిరుతను చూశాం

మత్స్యకారుల సమాచారంతో అధికారుల అప్రమత్తం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో కొద్ది రోజులుగా చిరుత పులి సంచారం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. రావులపాలెం-కొమరాజులంక సమీపంలో గౌతమి గోదావరిలోని మధ్యలంక ప్రాంతాల్లో చిరుత సంచరిస్తుందన్న వార్త ఆదివారం సాయంత్రం చక్కర్లు కొట్టింది. నారాయణలంకకు చెందిన వెంకన్న, ఊబలంకకు చెందిన గంగరాజులు పులి కనిపించిందని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. గోదావరిలో వేటకు వెళ్లిన సమయంలో తనకు కనిపించిందని ఒకరు చెప్పగా, తెల్లవారుజామున పడవపై వెళ్తుండగా గోదావరి దుబ్బులు మధ్యలో సడి జరిగిందని మరొకరు చెప్పారు. దీంతో డీఎఫ్ఓ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గౌతమి వంతెన సమీపంలో పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో మత్స్యకారులతో తిరిగి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆదివారం ఉదయం.. రావులపాలెంలోని ఓ పాఠశాల సమీపంలో పులి ఉందని, అటుగా ఎవరూ వెళ్లవద్దని పోలీసుల హెచ్చరిక అంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. విషయాన్ని రావులపాలెం పోలీసుల వద్ద ప్రస్తావించగా.. తాము ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. వదంతులు వ్యాప్తి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిరుత జాడకోసం గౌతమి వంతెన పైనుంచి తిలకిస్తూ..

లంక ప్రాంతాల్లో పరిశీలిస్తాం

చిరుత పులి సంచారంపై భయభ్రాంతులకు గురికావద్దు. అటవీశాఖ అధికారులంతా చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రావులపాలెంలో చిరుత కనిపించిందని చెప్పడంతో వచ్చి పరిశీలించాం. చిరుత కదలికలకు సంబంధించి ఎటువంటి ఆచూకీ లభించలేదు. సోమవారం బోటు సాయంతో గోదావరి మధ్యలంక ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తాం.

- ప్రసాద్‌రావు, డీఎఫ్ఓ

పరి'శ్రమ'కు గుర్తింపు..

మన జిల్లాలో..

డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని 22 మండలాల పరిధిలో పలు గ్రామాల్లో చేనేత ఉత్పత్తులు, ఆహార పదార్థాల తయారీకి అనుకూలమైన ప్రాంతాలు ఉండడం ప్రత్యేకం. వాటిలో..

పరిశ్రమను పరిశీలిస్తున్న ఎన్టీవో బృందం

- **జీడిపప్పు పరిశ్రమ:** మలికిపురం మండలం మోరి, మోరిపాడులో జీడిపప్పు తయారీ పరిశ్రమలున్నాయి. వీటిలో మహిళలు నిర్వహించేవే అధికం. చెట్లనుంచి సేకరించిన గింజలను స్టీమ్ బాయిలర్, ఇటుకలతో కట్టిన బట్టీలు ఏర్పాటుచేసి కాల్చిన తరువాత పప్పు వేరుచేస్తారు. గ్రేడింగ్ చేసి పలు రకాలుగా విక్రయిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. వీరికి శ్రీకాకుళం జిల్లాలోని పలాస మాదిరిగా ఆధునిక యంత్రాలందిస్తే మరింత పురోభివృద్ధి సాధిస్తారు.

ఉపాధి పొందుతున్నది సుమారు 1000 కుటుంబాలు

- **చగోడీలకు ప్రత్యేకం:** అల్లవరం మండలం గోపాయిలంక చగోడీల తయారీకి పెట్టింది పేరు. ఇక్కడా మహిళలే తయారీదారులు. ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందితే మరింత మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ప్రస్తుతం తయారీదారులు 15 కుటుంబాలు
ఉపాధి పొందుతున్నది 100 కుటుంబాలు

గోపాయింక చగోడీలు

- **వూతరేకులకు పుట్టిల్లు:** ఆత్రేయపురం గ్రామం పేరు చెప్పగానే పూతరేకులే గుర్తుకొస్తాయి. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం పేటెంట్ హక్కులు కూడా కల్పించింది. ఇక్కడ్నుంచి తీసుకువెళ్లి ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తూ వందల మంది ఉపాధి పొందుతున్నారు.

ఉపాధి పొందుతున్న కుటుంబాలు 300

- **బొమ్మల తయారీ:** మామిడికుదురు మండలం పాశర్లపూడి బాడవ, లూటుకుర్రు, పెదపట్నం, పెదపట్నంలంక గ్రామంలో కొబ్బరి పీచుతో బొమ్మల తయారీపై నాబార్డు ద్వారా శిక్షణ ఇస్తున్నారు. వీరికి ఓఎన్జీసీ సంస్థ సీఎస్ఆర్ నిధులతో సదుపాయాలు కల్పిస్తోంది. కొండపల్లి బొమ్మల తరహాలో వీరికి ఆవకాశాలు కల్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా విక్రయాలు చేసే స్థాయికి చేరతారు.

ప్రస్తుతం శిక్షణ పొందుతున్నది 300

నాగ్రెడ్‌మిల్లి ప్రాంతంలో అనేక మంది మహిళలు పచ్చళ్లు తయారు చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు.

జిల్లావ్యాప్తంగా పరిశీలన చేస్తున్నాం

పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఎన్జీవో బృందం జిల్లాలో పర్యటిస్తోంది. వారికి డీఆర్‌డీఏ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సహాయసహకారాలు అందిస్తున్నాం. వారు పరిశీలన పూర్తిచేసిన తరువాత ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు. దానికి అనుగుణంగా భవిష్యత్తు కార్యాచరణకు రూపకల్పన జరుగుతుంది.

- ప్రసాద్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి

కొబ్బరి నూనె మార్కెట్‌కు కళ

అంబాజీపేట, న్యూస్‌టుడే: నెల రోజుల నుంచి కొబ్బరి ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఆ ప్రభావం కోనసీమ జిల్లా కొబ్బరి మార్కెట్‌లో కనిపిస్తోంది. జిల్లాలో ప్రధానమైన అంబాజీపేట కొబ్బరి నూనె మార్కెట్‌లో ధరలు పెరిగాయి. దీంతో తయారీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివిధ రకాలుగా వినియోగించే అన్ని కొబ్బరినూనె రకాల ధరలు సంతృప్తికరంగా ఉన్నాయి. రకాన్ని బట్టి కిలో సరాసరి రూ.100 నుంచి రూ.400 వరకు ధర పెరిగింది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాలకు ఇఎగుమతులు జోరుగా సాగుతున్నాయి. కొబ్బరినూనె తయారీకి అవసరమైన కొత్తకొబ్బరి ధర మార్కెట్‌లో బాగా పెరిగింది. క్వింటా కొత్తకొబ్బరి ధర రూ.9,000 నుంచి రూ.12,500ల వరకు ఎగబాకింది. దీంతో నూనె ధర పెరిగింది. ప్రజలు వంటల తయారీతో పాటు తాగేందుకు ఉపయోగించే కొబ్బరినూనె కిలో రూ.400 పలుకుతోంది. తలకు, ఒంటికి రాసుకునేది కిలో రూ.280 నుంచి రూ.300లు, సబ్బుల తయారీకి ఉపయోగించేది కిలో రూ.250, దీపారాధనకు కిలో రూ.140 నుంచి రూ.180 వరకు ప్రస్తుత మార్కెట్‌లో ధర పలుకుతోంది. నెల రోజుల క్రితం ఈ ధరలు అన్నీ కూడా తక్కువగానే ఉన్నాయి. రానున్న దీపావళి, కార్తిక మాసం పర్వదినాలకు ప్రాంతీయ మార్కెట్‌లో ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని కొబ్బరినూనె విక్రయదారుడు గెల్లి నాగేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

అంబాజీపేటలో విక్రయానికి సిద్ధంగా కొబ్బరినూనె సీసాలు

ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన నాయకులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. అమలాపురంలోని గడియారస్తంభం ప్రాంగణంలో జనసేన నాయకులు రెండో రోజు దీక్ష ఆదివారం నిర్వహించారు. అమలాపురం గ్రామీణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల నాయకులకు సాయంత్రం ఎమ్మెల్యే గిడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. చిక్కం భీముడు, గండి మణి, సుధా చిన్నా, కంకిపాటి వీరబాబు, చింతపల్లి చిన్నా, కాకిలేటి హరికృష్ణ, దంగేటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

బైపాస్‌రోడ్డు నిర్మాణ మార్పులపై నిరసన

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని పాశర్లపూడిలో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి మార్పులు చేశారని ఆరోపిస్తూ బాధిత రైతులు ఆదివారం అక్కడ ఆందోళన వ్యక్తం చేశారు. 2014లో నిర్దేశించిన విధంగా కాకుండా రోడ్డును మార్పు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల పేదరైతులైన తమకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు, తమ ఇళ్లు, స్థలాల మీదుగా నిర్మాణ పనులు చేపట్టవద్దంటూ నినాదాలు చేశారు. దీనిపై తమకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్రపతికి వినతి పత్రం పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వి.గణపతిరావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

కల్యాణ మండపం నిర్మాణానికి కృషి

అల్లవరం: శెట్టిబలిజ కుల పితామహుడు దొమ్మేటి వెంకట రెడ్డి పేరిట కల్యాణ మండపం నిర్మాణానికి మూడెకరాల స్థలం, రూ.5 కోట్ల మంజూరుకు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అల్లవరం హైస్కూల్ కూడలి వద్ద వెంకటరెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆదివారం ఆవిష్కరించారు. బర్మాకు వ్యాపార నిమిత్తం వెళ్లి అక్కడ పలు పదవులు నిర్వహించి, బర్మాకేసరి అవార్డు పొందిన ఘనత వెంకటరెడ్డికి దక్కుతుందన్నారు. స్థానికంగా ఎవరికైనా ఆరోగ్యశ్రీ పథకం వర్తించకపోతే తనను సంప్రదిస్తే వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తానన్నారు. పేద విద్యార్థుల చదువుకు సహాయసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం విగ్రహం ఏర్పాటుకు కృషి చేసినవారిని సత్కరించారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం పురపాలిక ఛైర్‌పర్సన్ సత్యనాగేంద్రమణి, ఎంపీపీ శేషారావు, బాలవేణి, శ్రీను, విష్ణు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి విగ్రహావిష్కరణలో మంత్రి సుభాష్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అశ్రునివాళి

పనిపట్ల మీకున్న నిబద్ధత, ఉన్నతమైన మీ ఆలోచనలు, విలువలు ఎందరికో స్ఫూర్తిదాయకం. మీరు ఎప్పటికీ మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

శ్రీ RSRKV రంగరాజు గారు
1958 - 2024

నాగార్జున ప్లాస్టిక్స్ | ఆదిత్య ఎలక్ట్రానిక్స్ | గ్రీన్ స్పేస్
స్నేహా ఏజెన్సీస్ | నాగార్జున ఫామ్స్ | గోదావరి అగ్రి ఫామ్స్

బాధాతప్త హృదయాలతో...
స్నేహితులు మరియు పార్టనర్స్

(c) eenadu

COLLECTOR'S OFFICE, KAKINADA

Ref.Coordn/(Elecs)-1/188/2024 Dt.30-09-2024

ANNEXURE - A

PREPARATION OF ELECTORAL ROLLS OF EAST-WEST GODAVARI GRADUATES' CONSTITUENCY OF ANDHRAPRADESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rules, 1960

In pursuance of rule 31(3) of t he Registration of Electors Rules, 1960 each of the Electoral Registration Officers whose particulars appear in the **FIRST SCHEDULE** below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the **6th November 2024 (Wednesday)** at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his / her name.

(2) The applications may also be sent to the Assistant Electoral Registration Officers / Designated Officers whose particulars are shown in the First Schedule below.

Applications can also be filed online at http://www.ceoandhra.nic.in

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these Constituencies should also **submit fresh applications in the prescribed form.**

Qualifications - Every person who is a citizen of India, and is ordinarily resident in the constituency and has for **atleast 3 years before 1st November 2024 (i.e., qualifying date)** been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualifica tion is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the Fi rst Schedule below. The period of three (3) years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form 18 **(annexed at SECOND SCHEDULE)** must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree or diploma certificate in original granted by the University or Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by any of the Additional Designated Officers, who is of the rank of :- (a) Tehsildars; (b) Principals of the Govt. Degree Colleges / Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges/ Girls Inter Colleges;*** d) joint Block Development Officers of all Blocks; (e) Executive Officers (Gazetted) of Nagar Palikas / Nagar Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (g) Notary Public; or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of Offices, in the pre-scribed format which is reproduced as **THIRD SCHEDULE** below, on the basis of entries in Government records in his custody or a copy of an entry in the record of the Statutory Body, Corporation or Public Undertaking specifying the degree or diploma certificate possessed by the claimant duly attested by the Head of the office concerned; **or**

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical Practitioners, the register of Chartered Accountants, the register of Engineers maintained by Institute of Engineers etc., **or**

(d) An affidavit by the claimant supported by a certificate from the Registrar of the University, or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom He / She had studied, **or**

(e) The mark sheet in original granted by the university **or** Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by the Additional Designated Officer*** provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed **Form 18** along with supported documents listed in para 3 above, as per the procedure given below :-

a) In case where the applications are sent by post to the ERO/AERO/ Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree certificate / mark sheet duly self-attested and duly authenticated by the Additional Designated Officer.

b) In cases where the applicant directly submits his application in person before the Designated Officer duly appointed for the purpose, he will produce the original degree certificate / mark sheet before the Designated Officer, who will verify the copies with the originals and return back the originals.

(5) Any application where the above procedure is not followed, will be summarily rejected by the ERO as incomplete.

(6) Applications in bulk whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all his staff together. One member of a family may also submit the Form 18 of the other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporti ng documents duly self-attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form 18 may be obtained from the Offices of ERO/AEROs/Designated Officers. Manuscript, typewritten, cyclostyled or privately printed forms / will also be accepted.

FIRST SCHEDULE

Name of the Constituency : East – West Godavari Graduates' Constituency

Extent : Erstwhile East Godavari and West Godavari Districts

Name (Sarvasree)	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	2	3	4	5
ELECTORAL REGISTRATION OFFICER				
Dr. D.Thippe Naik	District Revenue Officer, Kakinada District, Kakinada	Collector's office, Kakinada District, Kakinada	9849903862	East-West Godavari Graduaters' Constituency

ASSISTANT ELECTORAL REGISTRATION OFFICERS

Sl. No.	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	Sub-Collector, Rampachodavaram	Sub-Collector's Office, Rampachodavaram	9440801442	Rampachodavaram Revenue Division
2	Revenue Divisional Officer, Kovvur	RDO's Office, Kovvur	9491041425	Kovvuru Revenue Division
3	Revenue Divisional Officer, Narsapuram	RDO's Office, Narsapuram	9491041423	Narasapuram Revenue Division
4	Revenue Divisional Officer, Rajamahendravaram	RDO's Office, Rajamahendravaram	9849903863	Rajamahendravaram Revenue Division
5	Revenue Divisional Officer, Eluru	RDO's Office, Eluru	9491041424	Eluru Revenue Division
6	Revenue Divisional Officer, Jangareddigudem	RDO's Office, Jangareddigudem	9491041426	Jangareddigudem Revenue Division
7	Revenue Divisional Officer, Kakinada	RDO's Office, Kakinada	9849903864	Kakinada Revenue Division
8	Revenue Divisional Officer, Peddapuram	RDO's Office, Peddapuram	9849903865	Peddapuram Revenue Division
9	Revenue Divisional Officer, Amalapuram	RDO's Office, Amalapuram	9849903866	Amalapuram Revenue Division
10	Revenue Divisional Officer, Ramachandrapuram	RDO's Office, Ramachandrapuram	9618415521	Ramachandrapuram Revenue Division
11	Revenue Divisional Officer, Bheemavaram	RDO's Office, West Godavari, Bheemavaram	6302023578	Bheemavaram Revenue Division
12	Tahsildar, Gollaprolu	Tahsildar's Office, Gollaprolu	9849903880	Gollaprolu Mandal
13	Tahsildar, Kajuluru	Tahsildar's Office, Kajuluru	9849903877	Kajuluru Mandal
14	Tahsildar, Kakinada Rural	Tahsildar's Office, Kakinada Rural	9849903875	Kakinada Rural Mandal
15	Tahsildar, Kakinada Urban	Tahsildar 's Office, Kakinada Urban	9849903874	Kakinada Urban Mandal
16	Tahsildar, Karapa	Tahsildar's Office, Karapa	9849903908	Karapa Mandal
17	Tahsildar, Kothapalli	Tahsildar's Office, Kothapalli	9154247464	Kothapalli Mandal
18	Tahsildar, Pedapudi	Tahsildar's Office, Pedapudi	8008803207	Pedapudi Mandal
19	Tahsildar, Pithapuram	Tahsildar's Office, Pithapuram	9849903918	Pithapuram Mandal
20	Tahsildar, Samalkota	Tahsildar's Office, Samalkota	9849903876	Samalkota Mandal
21	Tahsildar, Thallarevu	Tahsildar's Office, Thallarevu	9849903878	Thallarevu Mandal
22	Tahsildar, Gandepalli	Tahsildar's Office, Gandepalli	9849903884	Gandepalli Mandal
23	Tahsildar, Jaggampeta	Tahsildar's Office, Jaggampeta	9849903883	Jaggampeta Mandal
24	Tahsildar, Kirlampudi	Tahsildar's Office, Kirlampudi	9849903886	Kirlampudi Mandal
25	Tahsildar, Kotananduru	Tahsildar's Office, Kotananduru	8008803205	Kotananduru Mandal
26	Tahsildar, Peddapuram	Tahsildar's Office, Peddapuram	9849903881	Peddapuram Mandal
27	Tahsildar, Prathipadu	Tahsildar's Office, Prathipadu	9849903885	Prathipadu Mandal
28	Tahsildar, Rowthulapudi	Tahsildar 's Office, Rowthulapudi	9154247588	Rowthulapudi Mandal
29	Tahsildar, Sankhavaram	Tahsildar 's Office, Sankhavaram	9849903906	Sankhavaram Mandal
30	Tahsildar,Thondangi	Tahsildar's Office, Thondangi	9849903907	Thondangi Mandal
31	Tahsildar, Tuni	Tahsildar's Office, Tuni	9849903887	Tuni Mandal
32	Tahsildar, Yeleswaram	Tahsildar's Office, Yeleswaram	9849903921	Yeleswaram Mandal
33	Tahsildar, Chagallu	Tahsildar's Office, Chagallu	9491041471	Chagallu Mandal
34	Tahsildar, Devarapalli	Tahsildar's Office, Devarapalli	9491041478	Devarapalli Mandal
35	Tahsildar, Gopalapuram	Tahsildar's Office, Gopalapuram	9491041484	Gopalapuram Mandal
36	Tahsildar, Kovvur	Tahsildar's Office, Kovvur	9491041468	Kovvur Mandal
37	Tahsildar, Nallajerla	Tahsildar's Office, Nallajerla	9491041451	Nallajerla Mandal
38	Tahsildar, Nidadavole	Tahsildar's Office, Nidadavole	9491041470	Nidadavole Mandal
39	Tahsildar, Peravali	Tahsildar's Office, Peravali	9491041473	Peravali Mandal
40	Tahsildar, Tallapudi	Tahsildar's Office, Tallapudi	9491041469	Tallapudi Mandal
41	Tahsildar, Undrajavaram	Tahsildar's Office, Undrajavaram	9491041474	Undrajavaram Mandal
42	Tahsildar, Anaparthi	Tahsildar's Office, Anaparthi	9849903910	Anaparthi Mandal
43	Tahsildar, Biccavole	Tahsildar's Office, Biccavole	9866484845	Biccavole Mandal
44	Tahsildar, Gokavaram	Tahsildar 's Office, Gokavaram	8008803194	Gokavaram Mandal
45	Tahsildar, Kadiam	Tahsildar 's Office, Kadiam	9849903901	Kadiam Mandal
46	Tahsildar, Korukonda	Tahsildar's Office, Korukonda	9704429999	Korukonda Mandal
47	Tahsildar, Rajahmundry Rural	Tahsildar's Office, Rajahmundry Rural	9849903860	Rajahmundry Rural Mandal
48	Tahsildar, Rajahmundry Urban	Tahsildar's Office, Rajahmundry Urban	9849903898	Rajahmundry Urban Mandal
49	Tahsildar, Rajanagaram	Tahsildar's Office, Rajanagaram	9849903900	Rajanagaram Mandal
50	Tahsildar, Rangampeta	Tahsildar 's Office, Rangampeta	9849903882	Rangampeta Mandal
51	Tahsildar, Seethanagaram	Tahsildar's Office, Seethanagaram	9581113334	Seethanagaram Mandal
52	Tahsildar, Allavaram	Tahsildar's Office, Allavaram	9849903861	Allavaram Mandal
53	Tahsildar, Amalapuram	Tahsildar 's Office, Amalapuram	9849903888	Amalapuram Mandal
54	Tahsildar, I.Polavaram	Tahsildar 's Office, I.Polavaram	8008803203	I.Polavaram Mandal
55	Tahsildar, Katrenikona	Tahsildar's Office, Katrenikona	8008803199	Katrenikona Mandal
56	Tahsildar, Malkipuram	Tahsildar 's Office, Malkipuram	9849903892	Malkipuram Mandal
57	Tahsildar, Mamidikuduru	Tahsildar's Office, Mamidikuduru	8008803204	Mamidikuduru Mandal
58	Tahsildar, Mummidivaram	Tahsildar's Office, Mummidivaram	9849903897	Mummidivaram Mandal
59	Tahsildar, Razole	Tahsildar 's Office, Razole	9849903891	Razole Mandal
60	Tahsildar, Sakhinetipalli	Tahsildar's Office, Sakhinetipalli	9849903893	Sakhinetipalli Mandal
61	Tahsildar, Uppalaguptam	Tahsildar's Office, Uppalaguptam	8008803200	Uppalaguptam Mandal
62	Tahsildar, Ainavilli	Tahsildar's Office, Ainavilli	9849903105	Ainavilli Mandal
63	Tahsildar, Alamuru	Tahsildar's Office, Alamuru	9849903902	Alamuru Mandal
64	Tahsildar, Ambajipeta	Tahsildar's Office, Ambajipeta	9849903890	Ambajipeta Mandal
65	Tahsildar, Atreyapuram	Tahsildar's Office, Atreyapuram	8008803202	Atreyapuram Mandal
66	Tahsildar, Kothapeta	Tahsilda r's Office, Kothapeta	9849903894	Kothapeta Mandal
67	Tahsildar, P Gannavaram	Tahsildar's Office, P.Gannavaram	9849903896	P.Gannavaram Mandal
68	Tahsildar, Ravulapalem	Tahsildar's Office, Ravulapalem	9849903895	Ravulapalem Mandal
69	Tahsildar, K. Gangavaram (Pamarru)	Tahsildar's Office, K.Gangavaram(Pamarru)	8008803197	K.Gangavaram Mandal
70	Tahsildar, Kapileswarapuram	Tahsildar's Office, Kapileswarapuram	8008803196	Kapileswarapuram Mandal
71	Tahsildar, Mandapeta	Tahsildar's Office, Mandapeta	9849903903	Mandapeta Mandal
72	Tahsildar, Ramachandrapuram	Tahsildar' s Office, Ramachandrapuram	9849903904	Ramachandrapuram Mandal
73	Tahsildar, Rayavaram	Tahsildar's Office, Rayavaram	9849903905	Rayavaram Mandal
74	Tahsildar, Addateegala	Tahsildar's Office, Addateegala	8330969052	Addateegala Mandal
75	Tahsildar, Devipatnam	Tahsildar's Office, Devipatnam	9640588148	Devipatnam Mandal
76	Tahsildar, Gangavaram	Tahsildar's Office, Gangavaram	7901286817	Gangavaram Mandal
77	Tahsildar, Maredumilli	Tahsildar's Office, Maredumilli	9959086952	Maredumilli Mandal
78	Tahsildar, Rajavommangi	Tahsildar's Office, Rajavommangi	7688833328	Rajavommangi Mandal
79	Tahsildar, Rampachodavaram	Tahsildar's Office, Rampachodavaram	9492631832	Rampachodavaram Mandal
80	Tahsildar, Y.Ramavaram	Tahsildar's Office, Y.Ramavaram	6305006949	Y.Ramavaram Mandal
81	Tahsildar, Chintoor	Tahsildar's Office, Chintoor	9494485583	Chintoor Mandal
82	Tahsildar, Kunavaram	Tahsildar's Office, Kunavaram	7331179060	Kunavaram Mandal
83	Tahsildar, VR Puram	Tahsildar 's Office, VR Puram	7331179068	V.R.Puram Mandal
84	Tahsildar, Yetapaka	Tahsilda r's Office, Yetapaka	6304241316	Yeta paka Mandal
85	Tahsildar, Akividu	Tahsilda r's Office, Akividu	9491041467	Akividu Mandal
86	Tahsildar, Bhimavaram	Tahsildar's Office, Bhimavaram	9491041460	Bhimavaram Mandal
87	Tahsildar, Ganapavaram	Tahsildar's Office, Ganapavaram	9491041450	Ganapavaram Mandal
88	Tahsildar, Kalla	Tahsildar's Office, Kalla	9491041456	Kalla Mandal
89	Tahsildar, Palakoderu	Tahsildar's Office, Palakoderu	9491041457	Palakoderu Mandal
90	Tahsildar, Undi	Tahsildar's Office, Undi	9491041459	Undi Mandal
91	Tahsildar, Veeravasaram	Tahsildar's Office, Veeravasaram	9491041458	Veeravasaram Mandal
92	Tahsildar, Achanta	Tahsildar's Office, Achanta	7702279299	Achanta Mandal
93	Tahsildar, Mogaltur	Tahsildar's Office, Mogaltur	9491041466	Mogaltur Mandal
94	Tahsildar, Narasapuram	Tahsilda r's Office, Narasapuram	9491041465	Narsapuram Mandal
95	Tahsildar, Palacole	Tahsildar's Office, Palacole	9491041464	Palacole Mandal
96	Tahsildar, Penugonda	Tahsildar's Office, Penugonda	9491041472	Penugonda Mandal
97	Tahsildar, Penumantra	Tahsildar's Off ice, Penumantra	9491041475	Penumantra Mandal
98	Tahsildar, Poduru	Tahsildar's Office, Poduru	9491041462	Poduru Mandal
99	Tahsildar, Elamanchili	Tahsilda r's Office, Elamanchili	9491041463	Yelamanchili Mandal
100	Tahsildar, Tadepalligudem	Tahsildar's Office, Tadepalligudem	9491041442	Tadepalligudem Mandal
101	Tahsildar, Tanuku	Tahsildar's Office, Tanuku	9491041477	Tanuku Mandal
102	Tahsildar, Attili	Tahsildar's Office, Attili	7993948739	Attili Mandal
103	Tahsildar, Iragavaram	Tahsildar's Office, Iragavaram	9491041476	Iragavaram Mandal
104	Tahsildar, Pentapadu	Tahsildar' s Office, Pentapadu	8121341447	Pentapadu Mandal
105	Tahsildar, Bhimadole	Tahsildar's Office, Bhimadole	9491041441	Bhimadole Mandal
106	Tahsildar, Denduluru	Tahsildar's Office, Denduluru	9491041449	Denduluru Mandal
107	Tahsildar, Eluru Rural	Tahsildar' s Office, Eluru Rural	9491041432	Eluru Rural Mandal
108	Tahsildar, Eluru Town	Tahsildar's Office, Eluru Town	9491041440	Eluru Town Mandal
109	Tahsildar, Nidamarru	Tahsildar's Office, Nidamarru	9491041453	Nidamarru Mandal
110	Tahsildar, Pedapadu	Tahsildar's Office, Pedapadu	9491041444	Pedapadu Mandal
111	Tahsildar, Pedavegi	Tahsildar's Office, Pedavegi	9491041445	Pedavegi Mandal
112	Tahsildar, Unguturu	Tahsildar's Office, Unguturu	9491041448	Unguturu Mandal
113	Tahsildar, Buttayagudem	Tahsildar's Office, Buttayagudem	9491041482	Buttayagudem Mandal
114	Tahsildar, Dwaraka Tirumala	Tahsildar's Office, Dwaraka Tirumala	9491041446	Dwaraka Tirumala Mandal
115	Tahsildar, Jangareddigudem	Tahsildar's Office, Jangareddigudem	9491041480	Jangareddigudem Mandal
116	Tahsildar, Jeelugumilli	Tahsildar's Office, Jeelugumilli	9491041485	Jeelugumilli Mandal
117	Tahsildar, Kamavarapukota	Tahsildar's Office, Kamavarapukota	9491041455	Kamavarapukota Mandal
118	Tahsildar, Koyyalagudem	Tahsildar's Office, Koyyalagudem	9491041481	Koyyalagudem Mandal
119	Tahsildar, Kukunoor	Tahsildar's Office, Kukunoor	9492362623	Kukunoor Mandal
120	Tahsildar, Polavaram	Tahsildar's Office, Polavaram	9491041483	Polavaram Mandal
121	Tahsildar, T.Narsapuram	Tahsilda r's Office, T.Narsapuram	9491041454	T. Narsapuram Mandal
122	Tahsildar, Velairpadu	Tahsildar's Office, Velairpadu	9492360603	Velairpadu Mandal
123	Tahsildar, Chintalapudi	Tahsildar's Office, Chintalapudi	9491041443	Chintalapudi Mandal
124	Tahsildar, Lingampalem	Tahsildar's Office, Lingampalem	9491041452	Lingampalem Mandal

DESIGNATED OFFICERS

I) (i) Revenue Divisional Officer, Chinturu of Alluri Seetharamaraju District, (ii) Revenue Divisional Officer, Kothapeta of Dr.B.R.Ambedkar Konaseema District & (iii) Revenue Divisional Officer, Tadepalligudem of West Godavari District.,

II) All Muncipal Commissioners of Corporations, Municipalities and Nagar Panchayats of Erst-while East and West Godavari Districts.

III) All Mandal Parishad Development Officers of Erst-while East and West Godavari Districts.

IV) All Mandal Educational Officers of Erst-while East and West Godavari Districts and all Deputy Inspector of Schools of Erst-while East and West Godavari Districts

SECOND SCHEDULE

FORM-18 నమూనా–18

(See Rule 31) (31వ నియమం చూడండి)

ELECTION COMMISSION OF INDIA భారత ఎన్నికల సంఘం

Claim for inclusion of name in the Electoral roll for a Graduates' Constituency

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు దరఖాస్తు

To

The Electoral Registration Officer, (Graduates) Constituency

ఓటరు నమోదు అధికారి గారికి.....(పట్టభద్రుల) నియోజకవర్గం

SPACE FOR PASTING ONE RECENT UNSIGNED PASSPORT SIZE PHOTOGRAPH SIZE (4.5 CM x 3.5 CM) SHOWING FRONTAL VIEW OF FULL FACE WITH THIS BOX
పూర్తి ముఖము కనిపించే విధంగా (4.5 సెం.మీ. x 3.5 సెం.మీ.) ఇటీవల పాస్‌పోర్ట్ సైజు ఫోటో ఒకదానిని అతికించండి.

Sir,

I request that my name be registered in the electoral roll for the above (Graduates) Constituency

నా పేరును.....

(పట్టభద్రుల) నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నమోదు చేయవలసినదిగా కోరుచున్నాను.

1. The particulars are: / వివరాలు:-

Full Name
పూర్తి పేరు

Father's/Mother's/Husband's Name (in full)
తండ్రి/తల్లి/భర్త పేరు (పూర్తిగా)

Qualification అర్హత..... Sex

Occupation వృత్తి..... లింగం.....

House address (Place of ordinary residence) ఇంటి చిరునామా (సాధారణ నివాస ప్రదేశం)

House/Building/Apartment No. గృహం/భవనం/అపార్ట్‌మెంట్ నెంబరు:	Street/Mohalla వీధి/మొహల్లా
Town/Village పట్టణం/గ్రామం	Post Office పోస్టాఫీసు
Police Station/Tahsil/Taluqa/Mouza పోలీసు స్టేషను/తహశీల్/తాలూకా/మౌజా	
District జిల్లా	State రాష్ట్రం

Age వయసు..... Years సంవత్సరాలు Months నెలలు Date of Birth పుట్టినతేది D D / M M / Y Y Y Y

Disability (if any): (Tick appropriate box) (Optional Field) వైకల్యం (ఉంటే): (సముచిత గడిని టిక్ చేయండి) (ఐచ్ఛిక అంశం)

Visual impairment దృష్టిలోపం | Speech & Hearing Disability మూగ & వినికిడి వైకల్యం | Locomotar Disability లోకో మోటార్ వైకల్యం | Other ఇతరములు

Whether registered as an elector for any assembly constituency.....

If yes, the mention the following

ఏ శాసనసభ నియోజకవర్గంలోనైనా ఓటరుగా నమోదు చేయబడినారా అవును అయితే ఈ క్రింది వాటిని తెలపండి.....

(a) Number and Name of the Assembly Constituency .....

(ఎ) శాసనసభ నియోజకవర్గం నెంబరు మరియు పేరు

(b) Part/Polling Station No. (if known) .....

(బి) భాగం/పోలింగు స్టేషను నెం. (తెలిస్తే)

(c) Date of Birth D D / M M / Y Y Y Y

(సి) పుట్టిన తేది

(d) EPIC Number (if any) .....

(డి) ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నెంబరు (ఏదైనా)

Aadhaar Details (Please tick the appropriate box)

ఆధార్ వివరాలు (దయచేసి తగిన గడిని టిక్ చేయండి)

(a) (ఎ) Aadhaar Number ఆధార్ సంఖ్య or

(b) (బి) I am not able to furnish my Aadhaar Number because i don't have Aadhaar Number
నాకు ఆధార్ సంఖ్య లేనందున నా ఆధార్ సంఖ్యను సమకూర్చలేకపోతున్నాను

Contact Number: సంప్రదింపు ఫోన్ నెంబరు

Mobile NO. (optional) (1) మొబైల్.....

Landline (2) ల్యాండ్ లైన్.....

Email Id (if any) ఇ-మెయిల్ ఐడి (ఏదైనా).....

2. *I am a Graduate of the..... University having passed the Degree/Diploma Examination in the year.....
నేను.....సంవత్సరంలో డిగ్రీ/డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందున..... విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడనైతిని.

OR/లేదా

* I am in possession of a Diploma/Certificate in..... which is qualification equivalent to that of a Graduate University in India having passed the Examination for the Diploma/Certificate in the year.....
నేను భారతదేశంలో విశ్వవిద్యాలయపు ఒక గ్రాడ్యుయేట్ అర్హతకు సమానమైన..... డిప్లొమా/సర్టిఫికెట్‌ను కలిగివున్నాను ..... సంవత్సరంలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణుడనైతిని.

3. In support of my claim as being a Graduate in possession of the above Dioploma/Certificate. I submit herewith.....
పట్టభద్రునిగా ఉండటం/ పై డిప్లొమా/ సర్టిఫికెట్‌ను కలిగి ఉన్ననే నా క్లయింటుకు మద్దతుగా ఈ క్రింది వాటిని సమర్పిస్తున్నాను.

4. ** My Name has not been included in the electoral roll for this or any other Graduates' Constituency
నా పేరు ఈ పట్టభద్రుల నియోజకవర్గం లేదా మరే ఇతర పట్టభద్రుల నియోజకవర్గంలో చేర్చబడియుండలేదు

OR/లేదా

**My name has been included in the electoral roll for the..... Graduate's Constituency under the address given below and i request that it be deleted from that roll:-
ఈ క్రింద పేర్కొన్న చిరునామాలోని..... పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నా పేరు నమోదయింది అందువల్ల ఆ జాబితా నుండి తొలగించబడినదిగా కోరుచున్నాను.

5. I declare that i am a citizen of India and that all the particulars given above are true to the best of my knowledge and belief
నేను భారతదేశ పౌరుడినని మరియు పైన తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు నా విశ్వాసం మేరకు వాస్తవమని ధ్రువీకరిస్తున్నాను.

Place.....
స్థలము

Date.....
తేది

Signature of Claimant
క్లైయింటారుని సంతకం

(మిగతా 8వ పేజీలో)

(c) eenadu

వైభవంగా శాంతి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. అర్చకస్వాములు ఉత్సవ మూర్తులకు పాత కల్యాణ మండపంలో అలంకారోత్సవం చేశారు. విశేష పూజలు నిర్వహించి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించి పులకించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

యానాం: హరియాణాలోని రోహ్‌తక్‌లో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు జరిగిన 43వ జాతీయ సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో బాలుర డబుల్స్ విభాగంలో పుదుచ్చేరి జట్టు తృతీయ బహుమతి సాధించింది.

బహుమతి తీసుకుంటున్న క్రీడాకారులు, శిక్షకుల బృందం

బ్యాడ్మింటన్ శిక్షకుడు బొట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో డబుల్స్ జట్టు తరపున యానాం నుంచి కర్నీడి శివకిషోర్, కట్టుంగ డీఎస్‌వీవీ మణిదీప్, తమిళ్ సెల్వి(పుదుచ్చేరి), పాలెపు గంగాధరభరత్ ఆడారు. క్రీడాకారులు, శిక్షకులను యానాం బ్యాడ్మింటన్ క్లబ్ కార్యదర్శి కాపగంటి అనురాగ ఆదర్శ శేషసుమన్, సీనియర్ క్రీడాకారుడు రాయపరెడ్డి విజయ్ ఆదివారం అభినందించారు.

భావితరాల చదువుకు సైకిల్‌పై సాహసయాత్ర

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

కృత్రిమ మేధ, సాంకేతికతలో వస్తున్న మార్పులతో ఓవైపు దేశం దూసుకుపోతుంటే.. మరోవైపు పేదరికం వెక్కిరిస్తోంది. అభివృద్ధి కొంతమందికే పరిమితం అవుతోంది. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాల్సిన రాజకీయ నాయకులు హామీల పేరుతో మోసం చేస్తున్నారు. అమాయకత్వం అనే అంధకారంలోనే ఉంచేస్తున్నారు. దీనికి చదువే పరిష్కారం అని నమ్మాడు ఆ యువకుడు. అందుకోసం సైకిల్ యాత్ర మొదలు పెట్టారు. ఆ విశేషాలు 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

205 రోజుల్లో 15 రాష్ట్రాలు..

మధ్యప్రదేశ్ కరైరా తహసీల్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ కొన్నేళ్లు మీడియా రంగంలో పనిచేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులను నమ్మి మంచి, చెడు తెలుసుకోకుండా అమాయకంగా ఓటేసిన నిరక్షరాసులను చూసి జాలి పడ్డారు. పేదరికంతో బాల్యం నుంచే కష్టపడుతున్న చిన్నారులను చూసి చలించిపోయారు. వారికోసం ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. ఈ ఏడాది మార్చి 8న దిల్లీలో సైకిల్ యాత్ర ప్రారంభించారు. 205 రోజుల్లో 15 రాష్ట్రాల్లో 1,845 కి.మీ.లు ప్రయాణించారు. హరియాణా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల మీదుగా రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఇక్కడి నుంచి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కోల్‌కతా, డార్జిలింగ్, బీహార్, యూపీ, పంజాబ్, జమ్ము కశ్మీర్, లద్దాక్, సిమ్లా, హిమాచల్‌ప్రదేశ్ మీదుగా దిల్లీ చేరుకుని యాత్ర ముగిస్తారు.

మార్పే లక్ష్యం..

తన ప్రయాణంలో.. పని చేస్తున్న పిల్లలు కనిపిస్తే చదువుకోవాలని చెప్తారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడతారు. బడి, గుడి, పార్కులు అని తేడా లేకుండా అందర్నీ ఒక దగ్గర కూర్చోబెట్టి వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తారు. చదువుకోకపోతే ఏం నష్టపోతాం, ఎలాంటి కష్టాలు ఎదురవుతాయో వివరిస్తారు. పల్లెల్లోని పాఠశాలలకు వెళ్లి, చదువు ప్రయోజనాలు చెప్తారు. కొంతమంది వింటారు, మరికొంత మంది వినరు. పైగా విమర్శిస్తారు. అయినా తన ప్రయాణం ఆగదని అంటారు ప్రశాంత్. వీలైనంతమందిలో మార్పు తేవడమే తన లక్ష్యం అంటారు.

ఎన్నో సవాళ్లు..

ఈ ప్రయాణం మరీ సాఫీగా సాగట్లేదు. హిందీ, ఆంగ్లంలో చెబుతాను. ఎక్కడా భాష సమస్య రాలేదు కానీ, కర్ణాటకలో వచ్చింది. దానికి తోడు వర్షాలు. విజయవాడలో వరదల కారణంగా పిల్లల్ని కలుసుకోవడం కష్టమైంది. సైకిల్, దుప్పట్లు, గాలియంత్రం మాత్రమే తెచ్చుకున్నా. రాత్రిపూట గుడులు, ఆశ్రమాల్లో తల దాచుకుంటున్నా. 2025 మార్చి నాటికి 21 వేల కి.మీ. ప్రయాణించాలనేది నా ధ్యేయం.

- ప్రశాంత్

తప్పుడు ధ్రువపత్రాలతో ఆడించారు

తూ.గో.జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ప్రతినిధుల ఆరోపణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు బి.చెంగల్రాయనాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తమ స్వార్థ ప్రయోజనాలకు బాస్కెట్‌బాల్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని అదే సంఘానికి(రి.నెం.1299/94) చెందిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రామచంద్రపురం మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎన్‌వీవీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, వి.పురుషోత్తమరావు, అసోసియేట్ సెక్రటరీ బి.కృష్ణారావు ఆరోపించారు. రామచంద్రపురంలోని సమావేశంలో వారు మాట్లాడారు. వెల్ల, తాళ్లపాలెం సచివాలయాల అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ వయసు ధ్రువీకరణ పత్రాలతో 17 మంది క్రీడాకారులను ఆడించారన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి.. రాష్ట్ర క్రీడా మండలి వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ, అధ్యక్ష, కార్యదర్శులకు 2019, 2020లో పలుమార్లు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినా రాష్ట్ర సంఘం ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి మద్దతు ఉండటంతో శాప్ చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 20 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చిందన్నారు. 2022 డిసెంబరులో జరిగిన జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు అనర్హులను ఎంపిక చేశారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. అర్హులకు అవకాశం ఇవ్వాలని ఉత్తర్వు ఇచ్చిందన్నారు. జిల్లా సంఘం అమలాపురంలో 2018 ఏప్రిల్ 15న నిర్వహించిన నాలుగో అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు శాప్ ముందస్తుగా ఇచ్చిన రూ.1.25 లక్షలను చక్రవర్తి డ్రా చేశారని ఆరోపించారు. 2022-23లో రాష్ట్ర సంఘం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులు పొందిన ధ్రువపత్రాలు స్పోర్ట్స్ కోటాకు వర్తించవన్నారు.

అవన్నీ అవాస్తవాలు: ఈ ఆరోపణలపై రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తిని వివరణ కోరగా, అవన్నీ తప్పుడు ఆరోపణలన్నారు. రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాటి చెట్టుకు కొమ్మలొచ్చాయని..!

ముమ్మిడివరం మండలం గేదెల్లంకలో ఉత్తర వాహిణి పుష్కరాల రేవు వద్ద తాటిచెట్టు మట్టల్లో మొలకలు కనిపించాయి. కొందరు రైతులు వీడియో తీసి ఆదివారం సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. ఉద్యానశాఖ అధికారి ప్రసన్నలక్ష్మిని అడగ్గా జన్యుపరమైన లోపంతో వచ్చే అవకాశాలున్నాయన్నారు. గేదెల్లంకలో మాత్రం వరదల సమయంలో ప్రవాహానికి తాటిపండ్లు కొట్టుకు వచ్చి నీట మునిగిన చెట్టుపై మట్టల్లో నిలిచిన ఒండ్రుమట్టిలో ఉండిపోయి.. వర్షాలకు మొలకలు వచ్చి ఉండొచ్చని అన్నారు.

- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

క్షతగాత్రులకు నగదు సాయం

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణంలోని రావులచెరువు ప్రాంతంలో ఇటీవల బాణసంచా పేలుడు ఘటనలో మృతిచెందిన మహిళ కుటుంబానికి, గాయపడినవారికి జీఎంకే చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గుత్తుల మీరాకుమార్ ఆదివారం నగదు అందజేశారు. మృతురాలు గొవ్వాల నాగలక్ష్మి కుటుంబానికి రూ.2 లక్షలు, మిగిలిన అరుగురిలో ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు నుంచి రూ.60 వేలు, దాతలు రూ.2 లక్షలు అందజేశారన్నారు. గుబ్బల ప్రసాద్, పిల్లి నాగగోపాలకృష్ణ, వాసంశెట్టి శ్రీనివాస్, విత్తనాల శేఖర్, చెల్లుబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సరిగా లేక.. అయోమయం

అమలాపురం పట్టణం: స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది నిత్యం అమలాపురం వస్తుంటారు. వారంతా సమయం ఎంతైందో తెలుసుకునేందుకు స్థానిక గడియార స్తంభం వంక చూస్తారు. అంతటి ప్రాధాన్యం ఉన్న ఇక్కడి గడియారంలో సమయం తప్పుగా చూపిస్తుండడం అయోమయంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. సమయం తెలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీని గురించి మున్సిపల్ డీఈ సతీష్‌ను అడుగగా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

(6వ పేజీ తరువాయి)

NOTE: Any Person who makes a statement or declaration which is false and which the either knows or believes to be false or does not believe to be true is punishable under section 31 of the Representation of the People Act, 1950

గమనిక: ఎవరైనా వ్యక్తి తెలిసి లేదా అబద్ధమని విశ్వసించినా లేదా వాస్తవం కాదని నమ్మి తప్పుడు డిక్లరేషన్ లేదా ప్రకటన ఇచ్చినట్లయితే, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 31వ విభాగం క్రింద శిక్షార్హుడు

*Strike off the paragraph not applicable
పర్తించని పేరాగ్రాఫ్‌ను కొట్టివేయండి

**Strike off the inappropriate alternative
అనవసర ప్రత్యామ్నాయాన్ని కొట్టివేయండి

Intimation of action taken తీసుకున్న చర్య వివరాలు

The application in Form 18 of Shri/Smt/Kumari.....
address..... has been
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా..... నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తును
(a) accepted and the name of Shri/Smt/Kumari..... has been registered
at Serial No..... in Part No.....
(ఎ) అంగీకరించి శ్రీ/శ్రీమతి/కుమారి..... పేరును..... భాగం.....
పరుస..... నెంబరులో నమోదు చేయడమైనది
(b) rejected for the reason.....
(బి)..... కారణం వల్ల తిరస్కరించడమైనది

Date.....
తేదీ:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

.....(Perforation) వరుసగా రంధ్రాలు చేయాలి.....

Receipt for Application దరఖాస్తుకు రశీదు

Received the application in Form 18 of Shri/Smt/Kumari *.....
address*.....
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా.....
నుండి నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తు అందింది.

Date .....
తేదీ:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

*To be filled in by the applicant
దరఖాస్తుదారు పూరించాలి

THIRD SCHEDULE

FORMAT

Certificate issued to a Graduate employee by the Gazetted head of office regarding his educational qualification

Certified on the basis of entries in Government records in my custody that Shri / Kumari / Smt. _____ (here give name in full) Son / Daughter / Wife of _____ who is employed in this office as _____ has passed _____ (Here mention the particulars of the degree / diploma examination) from _____ (Here mention the name of the University/Board) in the year _____

Place: _____
Date : _____

(Signature of Head of Office)
(To be signed by a Gazetted Officer)

SCHEDULE

S.No.	Activities	Period/Date
1	Issued of Public Notice under Rule 31(3) of the Registration of Electors rules, 1960	30-09-2024 (Monday)
2	First re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration Electors Rules, 1960	16-10-2024 (Wednesday)
3	Second re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registraion of Electors Rules, 1960	25-10-2024 (Friday)
4	Last date of receipt of appliccations in Form-18 or 19 as the case may be	06-11-2024 (Wednesday)
5	Period for the preparation of manuscripts and printing of Draft Electoral Rolls	20-11-2024 (Wednesday)
6	Draft Publication of Electoral Rolls	23-11-2024 (Saturday)
7	Period of filing of claims and objections	23-11-2024 (Saturday) to 09-12-2024 (Monday)
8	Date by which the claims and objections shall be disposed of and supplements be prepared and printed	25-12-2024 (Wednesday)
9	Final publication of Electorl Rolls	30-12-2024 (Monday)

Sd/ **Electoral Registration Officer**
East-West Godavari Graduates Constituency &
District Revenue Officer, Kakinada District, Kakinada

భీమన్న తనయ.. సాహితీ విజయ

న్యూస్‌టుడే, మామిడికుదురు, రాజోలు

తండ్రి భీమన్న, తల్లి నాగరత్నమ్మతో విజయభారతి, సోదరి, సోదరులు

సాహితీలోకంలో ధ్రువతారగా వెలుగొందిన మహాకవి పద్మభూషణ్ బోయి భీమన్న సాహిత్య విలువల స్ఫూర్తితో పలు గ్రంథాలు రాసి జాతీయ స్థాయిలో పురస్కారాలు పొందిన తనయ డాక్టర్ విజయభారతి(83) ఆపార సేవలందించారు. అంబేడ్కర్, జ్యోతిరావు పులే జీవిత చరిత్రలను పుస్తకాల రూపంలో ప్రజలకు సవివరంగా తెలియజేయడమే కాకుండా పలు అంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. సాహితీవేత్తగా కీర్తి శిఖరాలను అందుకున్న ఆమె శనివారం హైదరాబాద్‌లో మృతిచెందడంతో రాజోలు, మామిడికుదురు ప్రాంతాల్లో పలువురు కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు ఆమె సేవలు గుర్తుచేసుకున్నారు.

కోనసీమలోని మామిడికుదురు గ్రామానికి చెందిన విజయ భారతి 1941లో రాజోలులో జన్మించారు. ఆమె బాల్యమంతా తాతయ్య గొల్ల చంద్రయ్య ఇంట్లోనే గడిచింది. 1990 ప్రాంతంలో చివరి సారిగా మేనత్త బోయి ద్రౌపది ఇంటికి మామిడికుదురు వచ్చారు. తెలుగు సాహిత్యంలో పీహెచ్‌డీ చేసిన ఆమె విభిన్న అంశాలపై 20కి పైగా పుస్తకాలు రాశారు. తన తల్లి శత జయంతి సందర్భంగా 'మా అమ్మ బోయి నాగరత్నమ్మ జ్ఞాపకాలు' పేరుతో ఆమె రాసిన పుస్తకం 2019లో ముద్రితమైంది.

చక్కని విశ్లేషకురాలు

సాహిత్యంలోనే కాకుండా చక్కని విశ్లేషకురాలిగా విజయభారతి ఖ్యాతికెక్కారు. గతంలో ఆమెతో ఓసారి మాట్లాడా. ద్రౌపది కవితలు, దళిత, స్త్రీ సమస్యల కథలు, మహిళల హక్కులు, చరిత్ర మార్చిన మనిషి, రాళ్ల కరిగే వేళ, తెలుగు పొడుపు కథలు వంటి పలు పుస్తకాలను నాకు పంపించారు. అవి చాలా మందికి అందజేశా. ఆమె సాహితీ సేవలు అందరికీ స్ఫూర్తిగా నిలిచాయి.

- పాలమూరి విక్రమ్, రచయిత, పాశర్లపూడిలంక

సామాజిక బాధ్యతతో కవితా ప్రక్రియకు వన్నె

కాజులూరు, న్యూస్‌టుడే: కేంద్ర సాహిత్య అకాడమీ, ఆంధ్ర కుటీరం (పల్లిపాలెం) సంయుక్త నిర్వహణలో ప్రసిద్ధ కవి, రచయిత మధునాపంతుల సత్యనారాయణమూర్తి కవితా పఠనం పల్లిపాలెం గ్రామంలోని కామరాజు కళాక్షేత్రంలో ఆదివారం ఉత్సాహంగా సాగింది. కవిసంధి సభకు ఆంధ్ర కుటీరం కార్యదర్శి ఎంవి.చలపతి స్వాగతం పలికారు. సత్యనారాయణ మూర్తి, ప్రేక్షకులతో తెలుగు కవిత్వం, తీరుతెన్నులు, స్వీయకవిత్వం, తనకు ప్రేరణ ఇచ్చిన అంశాలు తదితర విషయాలపై వివరించారు. కవి సామాజిక బాధ్యతతో కవితా పక్రియకు వన్నె తేవాలన్నారు. యువతరం కవులు, రచయితలు తమ పూర్వీకుల సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని, తద్వారా మంచి సాహిత్యాన్ని సృష్టించగలరని తెలిపారు. ఈ కవిసంధి సభ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యుడు చింతకింది శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. రచయితలు దాట్ల దేవదానం రాజు, అవధానుల మణిబాబు, సహకవులు, కథకులు పాల్గొన్నారు

కవిసంధి సభలో సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరావు

ఏపీ టైలర్స్ సమాఖ్య ఏర్పాటుకు తీర్మానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం అన్నపూర్ణమ్మ పేట నాయీబ్రాహ్మణ అసోసియేషన్ హాల్లో ఏపీ టైలర్స్ సొసైటీల సమాఖ్య సమావేశం ఆదివారం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరై రాష్ట్ర నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పోగులపల్లి మల్లికార్జునరావు (ఒంగోలు), కార్యదర్శిగా డి.ఎన్.ఎస్.సుబ్రహ్మణ్యం(కాకినాడ), కోశాధికారిగా బసవ దుర్గారావు(విజయవాడ)లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుందని, ఫెడరేషన్ ఏర్పాటు కోసం సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు సభ్యులు చెప్పారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే విధంగా నాయకత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 206 సొసైటీ సభ్యులు హాజరయ్యారు.

ధరవరలు

లంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	12,000
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
సీడీ కాయ (వెయ్యిండికి)	16,000-17,000
పాత (ముమ్మడి) కాయ	15,000-17,500
కొత్త (పచ్చి) కాయ	
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: లంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూలలో	
పారంరేటు	116-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

అంబాజీపేటలో వరుస చోరీలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట మండలంలో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అంబాజీపేటలో శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత స్థానిక పోస్టాఫీసు ఎదురుగా ఉన్న విజయలక్ష్మీ ఏజెన్సీస్ ఎరువులు, పురుగుమందుల దుకాణంలో, స్థానిక వీరభద్రాటాకీసు సమీపంలో ఉన్న విజయ కనకదుర్గమ్మ ఆలయంలో చోరీలు జరిగాయి. విజయలక్ష్మీ ఏజెన్సీస్ దుకాణం వెనుక ఉన్న గోదాము నుంచి తలుపు పెకలించి గుర్తుతెలియని వ్యక్తి దుకాణంలోకి ప్రవేశించి రూ.70 వేల నగదును అపహరించాడు. అలాగే విజయ కనకదుర్గమ్మ ఆలయంలో ఉన్న హుండీ బద్దలుకొట్టి అందులో ఉన్న నగదును దోచుకున్నాడు. చోరీలు జరిగిన ఈ రెండు ప్రాంతాలను పోలీసులు ఆదివారం పరిశీలించారు. ఎరువుల దుకాణంలో జరిగిన చోరీకి సంబంధించి, సీసీ కెమెరా పుటేజ్‌ను స్థానిక పోలీసులు పరిశీలించారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎరువుల దుకాణంలోని సీసీ కెమెరాలో నిక్షిప్తమైన చోరీ దృశ్యం

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F, 1st Floor అమ్మకమునకు కలదు. Contact No.94410 37735.

JOBS
హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ ఐస్ పాప్ ఫ్రీ. శాలరీ: 16000 25000. Ph: 9550110629, 8466882075.
VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. అమెరికాలోని అట్లాంటాలో పనిచేయుటకు బాదర బందీలేని వారు కావలెను. 93464 41024.
రాజమండ్రిలో ప్రముఖ సైనాస్ కంపెనీలో పనిచేయుటకు ★ రికవరీ మేనేజర్స్ కావలెను. జీతం: 18,000/- + TA - DA ఇవ్వబడును. ఆదివారం కూడా ఇవ్వే Day పర్మ్ చెయ్యాలి. Ph: 81870 83218.
కాకినాడ Foton Doors కంపెనీ నందు పనిచేయుటకు Marketing Executives (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి. Contact: 88826 56789.

హరికృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. Ph: 96405 28899, 96406 18899.
Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. బాధ్యతగల కపుల్స్ కా॥ భర్త, మగ పేషంట్‌కి సేవ. భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥), జీ: 28-32 వేలు+ రూం ఫ్రీ. Ph: 9849053822.
క్షేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు పర్మనెంట్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. Ph: 85209 80099, 85208 74499.

CATERING
రాయపూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-35 పైన॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న డైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఆహ్వాన శుభపత్రికను విడుదల చేస్తున్న సభ్యులు

3 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

అంబాజీపేట: స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 12వతేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వాసవి వైశ్యసంఘం అధ్యక్ష కార్యదర్శులు కాసు శ్రీనివాసరావు, గోకవరపు శివ, కోశాధికారి బొండాడ శివ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. 14వతేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు.

డిగ్రీ కళాశాలలో ముగిసిన కార్యశాల

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరా మీడియా సొల్యూషన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. దీనికి ప్రిన్సిపల్ పి. సాయిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యశాలలో 50 మంది విద్యార్థులకు ట్రైనర్ టి. జీవన్‌వర్మ శిక్షణ ఇచ్చారు. వీరిలో పలువురికి ఉపాధి కల్పిస్తామని వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. వరప్రసాద్, పద్మనాభం, నల్లి రాజు, గోపాలకృష్ణ, సాగర్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సాయిబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

వీధి దీపాలకు మరమ్మతులు

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని అమలాపురం రోడ్డులో విద్యుత్తు దీపాలు వెలగక పోవడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఈనాడు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

అంతా మాయ.. నివాసం ఎలా..!

అర్హులైన కుటుంబాలు ఇళ్ల నిర్మాణాలకు గత వైకాపా పాలనలో కోట్లాది రూపాయల వ్యయంతో సిద్ధం చేసిన జగనన్న లేఔట్లు పలుచోట్ల నివాసాలకు దూరంగా ఉన్నాయి. అందులో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ఎవరూ ముందుకు రావడం లేదు. స్థలాల కొనుగోళ్లు, వాటిని ఎత్తుచేసేందుకు చేపట్టిన మట్టి పూడిక పనుల్లో నిబంధనలకు నీళ్లు వదలడంతోనే ఈ దుస్థితి నెలకొంది.

పరిశీలన

-న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు

కాలువ పొంగితే లేఔట్ మునకే

మామిడికుదురు మండలంలోని పాశర్లపూడి-పాశర్లపూడిలంకలో నాలుగు లేఔట్లకు 4.90 ఎకరాల భూమిని ఎకరా సుమారు రూ. 40 లక్షలు చొప్పున కొనుగోలు చేశారు. 206 మంది లబ్ధిదారులకు పట్టాలిచ్చారు. కాలువను ఆనుకుని ఉన్న ఈ భూములకు రెవెన్యూ అధికారులు ఎక్కువ మొత్తంలో వ్యయం చేశారన్న ఆరోపణలున్నాయి. భారీ వర్షాలకు కాలువ పొంగి స్థలాలు పూర్తిగా మునుగుతున్నాయి. రాకపోకలు చేసే రోడ్డు కూడా మోకాలి లోతు నీటిలో కూరుకుపోతోంది. మరో మూడు అడుగుల మేర మెరక చేస్తేనే నివాసం ఉండే అవకాశం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

పాశర్లపూడిలో ఇటీవల వర్షాలకు మునిగిన లేఔట్

పూడిక చేసినా స్థలాలు చెరువులే

రాజోలు మండలం చింతలపల్లిలో ఎకరా భూమిని రూ. 45 లక్షలకు కొనుగోలు చేశారు. 50 మందికి పట్టాలిచ్చారు. ఇక్కడ ఇంత ధర లేకపోయినా అధికంగా వెచ్చించినట్లు ఆరోపణలున్నాయి. అప్పట్లో రూ. 6.60 లక్షల వ్యయంతో లోతట్టుగా ఉన్న స్థలానికి పూడిక చేశారు. వర్షం కురిస్తే చాలు స్థలమంతా చెరువులా మారిపోతుంది.

పరిశీలన చేసి నివేదిస్తాం..

ముందు బారిన పడుతున్న లేఔట్లు, సక్రమంగా పూడిక జరగని పనుల తీరుపై పరిశీలన చేస్తాం. కడలిలోని నివేశన స్థలంలో కప్పిన మట్టిని తిరిగి తరలించుకుపోవడంపై ఆరా తీసి చర్యలు తీసుకుంటాం. లేఔట్లలో పూడిక పూర్తి స్థాయిలో చేయాల్సిన పనులు, ఆక్రమించి రాకపోకలు చేసేందుకు రోడ్ల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

-ఎన్.ఎస్.ప్రసాద్, తహసీల్దారు రాజోలు
-అయ్యప్పనాయుడు, ఏఈ, గృహ నిర్మాణ శాఖ

పాతపుస్తకాల అమ్మకంపై వివాదం

రాజోలు, న్యూస్‌టుడే: శివకోటి జడ్పీ ఉన్నత పాఠశాలలో పాతపుస్తకాల అమ్మకంపై హెచ్.ఎం నయినాల శ్రీనివాసరావు, గ్రామస్థుల మధ్య వివాదం ఏర్పడింది. పాఠశాలకు చెందిన పాతపుస్తకాలను శనివారం హెచ్.ఎం అమ్ముతుండగా స్థానికులు అడ్డుకున్నారు. అప్పుడు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పుస్తకాల అమ్మకం విషయాన్ని ఎస్ఎంసీ ఛైర్మన్‌కు గాని, జిల్లా అధికారుల అనుమతిగాని లేకుండా ఎలా అమ్ముతారని వారు హెచ్.ఎంపై ధ్వజమెత్తారు. అనంతరం పుస్తకాలతో ఉన్న ఆటోను శనివారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై హెచ్.ఎం శ్రీనివాసరావును వివరణ కోరగా రెండేళ్ల నుంచి ఉన్న పుస్తకాలు పాడైపోతున్న కారణంగా ముగ్గురు ఉపాధ్యాయులతో కమిటీ వేసి ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. వీటి అనుమతి కోసం జిల్లా అధికారులకు విన్నవించానన్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదులు అందలేదని సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

వంట మేస్త్రీకి సన్మానం

పి.గన్నవరం: పి.గన్నవరం ధనవర్ష సహాయ సహకార పాడుపు సంస్థ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులకు భోజనాలు తయారు చేస్తున్న వంట మేస్త్రీ బోనగిరి వెంకటేశ్వరరావు దంపతులను ఆ సంస్థ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. కలియుగ నలభీముడి బిరుదును ఆయనకు అందించారు. ఆ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సత్కరించారు.

విజయభారతి సాహిత్య సేవలు అజరామరం

నివాళులర్పిస్తున్న స్థానికులు

మామిడికుదురు: పద్మభూషణ్ బోయి భీమన్న కుమార్తె , ప్రముఖ సాహితీవేత్త విజయభారతి పలు పుస్తక రచనలతో చేసిన సేవలు అజరామరంగా నిలుస్తాయని అంబేడ్కర్ యువజన, అభ్యుదయ భీమ్ సాహితీ సంఘాల నిర్వాహకులు పేర్కొన్నారు. విజయభారతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మామిడికుదురులోని బోయి భీమన్న మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఆవరణలో భీమన్న కాంస్య విగ్రహం ఎదురుగా విజయభారతి చిత్రపటాన్ని పెట్టి ఆదివారం నివాళులర్పించారు. సంఘ నాయకులు కలిగితి పల్లంరాజు, డాక్టర్ పొలమూరి విక్రమ్, మట్టా సత్తిబాబు, గోగి గోపాలకృష్ణ, బత్తుల శేఖర్, రొక్కాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ

అంబాజీపేట: కోనసీమ జిల్లా ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సంసాని రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.శంకరరావు నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు రామకృష్ణ తెలిపారు.

తిరుపతి లడ్డూ కల్తీపై నిరసన

పడమటిపాలెంలో దీపాలతో నిరసన ర్యాలీ

మలికిపురం: తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ అవ్వడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని పడమటిపాలెంలో ఆదివారం కూటమి నాయకులు, హిందూ యువత, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున దీపాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పలు వీధుల్లో ర్యాలీగా వచ్చి స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి తిరుపతిలో జరిగిన లడ్డూ కల్తీపై క్షమించమని స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆకుల మాధవీనాగలక్ష్మి, మాజీ సర్పంచి చినవెంకన్నాయుడు, మాజీ ఎంపీటీసీ అడ్డాల కాశీ, ముత్యాల తాతంబాబు, అంబటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

పేదలకు చేయూత సీఎం సహాయ నిధి

మలికిపురం, న్యూస్‌టుడే: పేద వర్గాలకు సీఎం సహాయ నిధి చేయూతగా నిలుస్తుందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురంలోని ఆయన నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉండ్రు జాన్ బాబు(సోంపల్లి)కి రూ. 33,500లు, సందాడి నాగమణి(కరవాక) కి రూ. 85,551లు, వై. ప్రీతి(రాజోలు) కి రూ. 2.09 లక్షల చొప్పున సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టరు గుండుబోగుల పెద్దకాపు, జనసేన పార్టీ రాజోలు మండల శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, విప్పర్తి సాయిబాబు, చాగంటి స్వామి, అడబాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

రాజోలు, న్యూస్‌టుడే: మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఓలేటి అన్నపూర్ణ, కాట్రు శకుంతల, ఎన్.రమురామయ్య, కె.వి.సత్యనారాయణమూర్తి, గెద్దాడ నాగలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిని రాజోలు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోదాడి సోమరాజు, నామన షణ్ముఖ్, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ బొర్రు వెంకట తిరుమలరావు, దార్ల పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న ఉపాధ్యాయులతో రోటరీక్లబ్ సభ్యులు

డీసీసీబీ సేవలపై అవగాహన

అంబాజీపేట: డీసీసీబీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేటలో డీసీసీబీ అందిస్తున్న సేవలు, డిపాజిట్లపై ఆదివారం అవగాహన కల్పించారు. డీసీసీబీ మేనేజర్ బి.నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ సత్య, అంబాజీపేట, చిరుతపూడి సీఈవోలు కుంపట్ల అయ్యప్పనాయుడు, భీమరాజు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టరుకు సన్మానం

మలికిపురం: మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టరుగా నియమితులైన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపును పలువురు నాయకులు అభినందించారు. మలికిపురంలోని ఆయన నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం తెలగా అభ్యుదయ సంఘం నాయకులు అడబాల శ్రీఅంజనేయులు, చిక్కాల వెంకట్రావు, దూది మందేశ్వరస్వామి, కుంపట్ల చిన్నారి,అడబాల బావన్నాయుడు పాల్గొన్నారు.

ర్యాలి ఆలయ ఈవోగా రమణమూర్తి

ఆత్రేయపురం: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయ ఈవోగా బీవీ రమణమూర్తి నియమితులయ్యారు. ఈయన రాజమహేంద్రవరం ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయం ఈవోగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఈవో కృష్ణ చైతన్య కపిలేశ్వరపురం అగస్తేశ్వర స్వామి, వేణుగోపాలస్వామి వార్ల దేవస్థానం ఈవోగా నియమితులయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ఉద్యోగి మృతి

వినుకొండ రూరల్ : ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రాగా కిందపడి ప్రైవేటు ఉద్యోగి మృతి చెందారు. ఈ ఘటన శనివారం రాత్రి పల్నాడు జిల్లా వినుకొండలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన నెర్ల పాపారావు(35) వినుకొండలోని పోట్లూరు ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని దొప్పలపూడి మాణిక్యంను వివాహం చేసుకుని స్థానికంగా నివాసం ఉంటున్నారు. తన సొంత జిల్లాకు చెందిన క్రీడాకారులు, అధికారులు వినుకొండ రాగా వారిని కలిసి తిరిగి వెళ్తున్న సమయంలో వేంకటేశ్వర హాలు వద్ద కుక్క అడ్డురాగా ద్విచక్ర వాహనం కిందపడి తలకు తీవ్ర గాయమైంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సమీర్ భాష తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

చికిత్స పొందుతూ మరొకరు..

ఆత్రేయపురం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు పశ్చిమ గోదావరి జిల్లా కోయిలగూడెం మండలం బయ్యనగూడెంలోని మంచిమి సత్యనారాయణ(53) భార్య రామలక్ష్మితో కలిసి శనివారం వాడపల్లి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చారు. తిరిగి వెళుతుండగా పులిదిండి సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు పడిపోయారు. ఇరువురికీ తీవ్ర గాయాలు కాగా రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సత్యనారాయణ మృతి చెందారు. కుమారుడు ఎస్సై సమీర్ భాష తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

ఆటలకు అనువేది?

జడ్పీ పాఠశాలలో పేరుకుపోయిన వ్యర్థాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: యాభై సంవత్సరాల పైబడి చరిత్ర గల ర్యాలి జడ్పీపాఠశాల వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ పాఠశాలలో ఎంతో ప్రతిభ గల క్రీడాకారులున్నా వారి సాధనకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. క్రీడామైదానం ఉన్నా చెత్తాచెదారాలతో నిండి ఉపయోగం లేకుండా ఉంది. ఓ మాదిరి వర్షం వస్తే నీరు చేరి ముంపునకు గురవుతోంది. రోజుల తరబడి అలాగే ఉండటం వల్ల దుర్గంధం వెదజల్లడంతోపాటు తరగతి గదుల్లోకి విషసర్పాలు, కీటకాలు వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కొంత భాగం ప్రహరీ నిర్మించి మిగతాది అలాగే వదిలేశారు. దీంతో అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి పాఠశాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో పీవీ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా నెలకొన్న సమస్యల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

అయినవిల్లి: సిద్ధివినాయక స్వామి ఆలయంలో అన్నదానట్రస్టుకు ముంబయికి చెందిన బోసం మెహ్రాశెలజ రూ. 25,001 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

ఆలమూరు, న్యూస్‌టుడే: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆలమూరు మండలం మోదుకూరులోని చుండ్రు శ్రీనివాస్ నియమితులయ్యారు. కొత్తపేట అసోసియేషన్‌లో ఈయన చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గంలో తీసుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు దాసంశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం సబ్‌స్టేషన్‌లో సోమవారం మరమ్మతులు కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏఈ రవికుమార్ అన్నారు. కొత్తకాలనీ, వెదిరేశ్వరం రోడ్డు, రావులపాడు, కె.ఎస్.ఆర్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

కార్యక్రమంలో విద్యార్థులు, ప్రవీణ్‌కుమార్

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలో కోటి మొక్కలు నాటడమే లక్ష్యమని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కాళ్లకూరి ప్రవీణ్‌కుమార్ అన్నారు. రావులపాలెంలోని సత్యసాయి సేవా మందిరంలో ఆదివారం మొక్కలు నాటడం, పేదలకు సాయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ మండలాధ్యక్షుడు పులవర్తి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పులవర్తి సూర్యాకాంతం ఛారిట్రబుల్ ట్రస్టు సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ విద్యార్థుల చదువు నిమిత్తం పి. రేణుక రూ. 20వేలు, వై. సంతోషి, స్వాతిక్, లహరికి ఒక్కొక్కరికి రూ. 10వేలు, గెడ్డం గెప్పిక రూ. 25వేలు, అంకాలి అత్యూష, లక్ష్మి పూజితలకు రూ. 15వేలు చొప్పున ఉపకార వేతనాలుగా అందించారు. వై. సంతోషకు లాప్‌టాప్‌ను ఇచ్చారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కొల్లేపర నరసింహారావు, సుబ్బారావు, నారాయణమూర్తి, కృష్ణారావు, మన్యం పర్వతవర్ధనరావు, నగేష్, చిట్టిబాబు, హనుమంతరావు, చిన్నబాబు, లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం

*అం*బాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలోని గృహనిర్మాణశాఖ కార్యాలయం వద్ద ఉన్న మలుపు ప్రాంతంలో రహదారి పాడైపోయింది. రాళ్లతేలిపోయి గుంతలు ఏర్పడ్డాయి. కొద్దిపాటి వర్షానికే ఇక్కడ రహదారిపై వర్షం నీరు నిలిచిపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇక్కడ ఇంకా వర్షం నీరు అలాగే ఉంది. ఈ ప్రాంతంలో రాకపోకలు సాగించే వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు ఆటోలో వెళ్లే విద్యార్థులు ఇక్కడ ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఇక్కడ రహదారి గుంతలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై సర్పంచి నాగాబత్తుల శాంతకుమారిని వివరణ కోరగా రహదారిని బాగు చేసేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

రిఫైనరీ ఎదుట పరిశుభ్రత ఇదేనా?

*ప*రిసరాలను శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జిల్లా అంతటా విస్తృతంగా సాగుతున్న తరుణంలో మామిడికుదురు మండలం నగరంలోని జాతీయ రహదారి ఆనుకుని ఓఎన్జీసీ రిఫైనరీ ఎదురుగా ఉన్న అధ్వాన పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గోడలపై తుప్పలు ఆవహించి, ప్రహరీ ఆనుకుని అధ్వాన పరిస్థితులు తలెత్తి ఇబ్బందికరంగా ఉన్నా శుభ్రత చర్యలు కానరావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. రిఫైనరీ ఎదుట పరిసరాలను చక్కగా తీర్చిదిద్ది అన్నివిధాల ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని విన్నపాలు చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, మామిడికుదురు

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రాష్ట్రస్థాయికి యూటీఎఫ్ జట్టు

విజయానందంలో సభ్యులు

ఉప్పలగుప్తం: అమలాపురంలో జరుగుతున్న జిల్లాస్థాయి ఉపాధ్యాయ ఒలింపిక్స్‌లో ఆదివారం ఉప్పలగుప్తం యూటీఎఫ్ జట్టు విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. గన్ను వరం జట్టుపై ఏడు వికెట్ల తేడాతో గెలుపొందిందని యూటీఎఫ్ శాఖ మండల అధ్యక్షుడు అత్తిలి సురేష్‌కుమార్ తెలిపారు. జట్టు సభ్యులను శాఖ జిల్లా అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంటీవీ సుబ్బారావు అభినందించారు.

కొంకాపల్లిలో ప్రత్యేక పూజలు

అమలాపురం పట్టణం: విజయదశమి వేడుకల సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొంకాపల్లి ఆలయంలో దర్శించుకున్నారు. 189వ ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు జ్ఞాపిక అందించి సత్కరించారు. పెద్దలు, యువత, పిల్లలు చెడీ తాఖీంఖానా ప్రదర్శించారు. ఎంపీటీసీ సభ్యుడు వనసా బుజ్జి, అబ్బు, ఫణి, దుర్గ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సుభాష్‌కు జ్ఞాపిక అందిస్తున్న సభ్యులు

లక్ష్మీగణపతి సన్నిధిలో అన్నసమారాధన

యానాం, న్యూస్‌టుడే: యానాం పిల్లారాయవీధిలోని లక్ష్మీగణపతి బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకుని వ్యాపారులు, స్థానికులు ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, అన్నసమారాధనను ప్రారంభించారు. పరిపాలనాధికారి మునిసామి, కమిషనర్ రామకృష్ణ, మాజీ వైస్‌ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్, నల్లం రాము తదితరులు పాల్గొన్నారు. గురుకృష్ణాపురం వల్లభ వినాయకస్వామి, అయ్యన్ననగర్ బాల గణపతి పందిళ్ల వద్ద అన్నసమారాధనలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: అమలాపురంలోని గొల్లగూడెం రోడ్డులో ఉన్న మురుగు కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దాంతో దుర్వాసన భరించలేకున్నాం. **- ప్రకాష్, వ్యాపారి**

సమస్య: అమలాపురంలోని భోగరాజువీధిలో చుట్టుపక్కలవారు చెత్తను పడేస్తున్నారు. చిందరవందరగా మారి వాసన వస్తోంది. వెంటనే దానిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి. **- కుమార్, స్థానికుడు**

సమస్య: అమలాపురంలోని కె.అగ్రహారం రోడ్డులో మట్టి, వ్యర్థాలు పేరుకుపోయి అపరిశుభ్రంగా తయారైంది. మరింత ఇబ్బందిగా మారకముందే వెంటనే తొలగించాలి. **- రామ్, స్థానికుడు**

పరిష్కారం: పట్టణంలోని గొల్లగూడెంరోడ్డు, భోగరాజువీధి, కె.అగ్రహారం రోడ్డు సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు.

సమస్య: గెద్దనపల్లి పరిధిలోని బక్కివారిపేటలో కొన్ని వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి. **- స్థానికులు**

పరిష్కారం: సమస్యను సర్పంచి సీతారామకృష్ణంరాజు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

సమస్య: కొప్పిగుంట పంచాయతీ పరిధిలో రోడ్డును ఆనుకుని చెత్త పేరుకుపోయింది. దాంతో పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోంది. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. **- గ్రామస్థులు**

పరిష్కారం: సమస్యను సర్పంచి వెంకటలక్ష్మికి తెలుపగా స్పందించారు. సిబ్బందితో పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు చేయించారు. **- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం, కాట్రేనికోన**

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఆసుపత్రి వీధిలో డ్రైయిన్ పూడిపోయింది. దాంతో నీరు ముందుకు సాగక వాసనతో ఇబ్బందిపడుతున్నాం. **- సీహెచ్ సుబ్రహ్మణ్యం, స్థానికుడు**

సమస్య: నగర పంచాయతీలోని మార్కెట్ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన కొడుతోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. **- పి.చినసత్యనారాయణ, స్థానికుడు**

పరిష్కారం: నగర పంచాయతీ పరిధిలోని ఆసుపత్రివీధి, మార్కెట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రాజు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి సమస్యలను పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, ముమ్మిడివరం**

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: అమలాపురం: **79939 35935** ముమ్మిడివరం: **80085 74166**

మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం

– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముమ్మిడివరం నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ఉన్న కాలనీలు మౌలిక వసతులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఈ కాలనీలు అభివృద్ధికి నోచుకోక రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ లేక మురికికూపాల్లోనే జీవనం సాగిస్తున్నారు. నియోజకవర్గంలో ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు, కాట్రేనికోన మండలాల్లో 69 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో సుమారు 126 వరకు కాలనీలున్నాయి. ఈ కాలనీల్లో రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతులు లేక యాతన తప్పడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కాలనీల్లో నీరు నిలిచి మురికివాడలను తలపిస్తున్నాయి. దాంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినా.. అక్కడ రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయలేదు. దీంతో కాలనీల్లో ప్రజలు మురికికూపాల్లో జీవనం సాగించాల్సివస్తోంది. పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించడం, ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వినియోగించుకోలేని పరిస్థితుల్లో గత పాలకులు గ్రామాల్లో వసతుల కల్పనను గాలికి వదిలేశారు.

అన్నంపల్లిలో రహదారి ఇలా..

నియోజకవర్గంలో ఉపాధి ఇలా..

- జాబ్ కార్డులు: **44,070**
- కూలీలు: **68,383**
- ఇప్పటివరకు చేసిన పని దినాలు: **7.80 లక్షలు**
- కూలీలకు చెల్లించిన వేతనాలు: **రూ.25.14 కోట్లు**

రూ.18 కోట్లతో పనులు..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7.80 లక్షల మంది కూలీలకు పని దినాలు కల్పించగా.. రూ.25.14 కోట్ల వేతనాలు అందించారు. ఉపాధి హామీ పథకంలో 60:40 శాతం నిష్పత్తిలో కూలీల వేతనాలు, మెటీరియల్ కాంపోనెంట్ పనులు చేపట్టడానికి అవకాశం ఉండడంతో అడ్మినిస్ట్రేషన్ ఖర్చులు పోను నియోజకవర్గంలో రూ.18 కోట్లతో డ్రెయిన్లు, రహదారులు, గోకులాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

కేశనకుర్రులో ఛిద్రంగా మారిన దారి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయడంతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తిగా వినియోగించుకుని డ్రెయిన్లు, సీసీ, పుంత రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇటీవల ఒకేసారి పంచాయతీల్లో గ్రామసభలు పెట్టి తీర్మానాలు తీసుకున్నారు. వాటి ప్రకారం నిర్మాణాలకు కార్యాచరణ చేపట్టారు.

కూటమి ప్రభుత్వం రాకతో కదలిక..

విగ్రహం వద్ద అధికారులు తదితరులు

చినబాపనయ్యనాయుడుకు నివాళి

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రజాప్రతినిధిగా సేవలందించిన బెజవాడ చినబాపనయ్యనాయుడు వర్ధంతిని సమాచారశాఖ ఆదివారం నిర్వహించింది. పరిపాలనాధికారి మునిస్వామి, కమిషనర్ రామకృష్ణ, జేఈ భగవాన్, బెజవాడ చినబాపనయ్యనాయుడు వంశస్థులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

తెలుగుభాషా సేవలకు సన్మానం

కాట్రేనికోన: శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అనకాపల్లిలో ఆదివారం నిర్వహించిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పద్యగానం చేశానని పి.లక్ష్మీవాడకు చెందిన యువకవి ఎలిపే మధు తెలిపారు. శతాధిక పద్యాలు రాస్తూ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న సేవలకుగాను కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, సాహితీమిత్రులు తదితరుల చేతుల మీదుగా సన్మానం అందుకున్నానని పేర్కొన్నారు. మధును గ్రామస్థులు అభినందించారు.

మధును సన్మానిస్తున్న ప్రముఖులు

గొల్లవిల్లి విద్యార్థినుల సత్తా

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నూకల రేవతీదివ్యభాను, దోనిపాటి మౌనిక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభచాటారు. కాకినాడలో జరిగిన ఉమ్మడి జిల్లా పోటీల్లో రేవతి హాకీ, మౌనిక ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై పల్నాడు జిల్లాలో జరుగుతున్న పోటీల్లో ఆడుతున్నట్లు పీడీ గొలకోటి ఫణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఆదివారం హెచ్ఎం లంకా రాణి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, సర్పంచి జొన్నాడ శ్రీదుర్గ, ఎంపీటీసీ సభ్యురాలు బాలమ్మ తదితరులు అభినందించారు.

నూకల దివ్యభాను

మౌనిక

ఇది కంకర దారట.. ఆనవాళ్లు ఎక్కడండీ..?

కాట్రేనికోన, న్యూస్‌టుడే: బంటుమిల్లి నుంచి పి.లక్ష్మీవాడకు వెళ్లే కంకర రోడ్డు గుంతలు స్థానిక వంతెన సమీపంలో బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిపడుతున్నామని ప్రజలు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో నిర్మించిన గ్రావెల్ రోడ్డు పాడయ్యి గుంతలు పడి వర్షపు నీరు చేరడంతో అధ్వానంగా మారిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. జేఈ ఫకీర్‌ను అడుగగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

యానాం మార్కెట్లో చీరమీను సందడి

యానాం, న్యూస్‌టుడే: ఏటా అక్టోబరు, నవంబరు నెలల్లో లభించే చీరమీను కాస్త ముందుగానే ఆదివారం యానాం రేవులో లభించి సందడి తెచ్చింది. రాజీవ్‌బీచ్‌లోని శివం స్నానఘట్టం వద్దగల చేపల వేలం కేంద్రానికి మత్స్యకారులు ఆదివారం సాయంత్రం మూడు క్యారేజీలతో చీరమీను తెచ్చారు. రెండు కిలోలకుపైగా బరువున్న క్యారేజీ చీరమీనును మత్స్యకార మహిళ సత్యవతి రూ.8 వేలకు వేలంపాటలో కొనుగోలు చేశారు. మరో రెండు చిన్న క్యారేజీల చీరమీనును ఇద్దరు రూ.5 వేలు, రూ.4 వేలు చొప్పున కొన్నారు. వాతావరణం అనుకూలంగా ఉండడంతో ఈ ఏడాది చీరమీను బాగా దొరికే అవకాశం ఉందని మత్స్యకారులు భావిస్తున్నారు. ఇక్కడ లభించే చీరమీను కొన్నవారు మసాలాతో వేపుడు, చింతకాయలతో కలిపి కూర వండుకుంటారు. యానాం నుంచి పుదుచ్చేరి, హైదరాబాద్, చెన్నై, దిల్లీ వంటి దూర ప్రాంతాలకు, ఫ్రాన్స్, అమెరికా తదితర దేశాల్లోని బంధుమిత్రులకు పంపిస్తుంటారు.

ఈ క్యారేజీ చీరమీను ఖరీదు రూ.8 వేలు

అర్జీల స్వీకరణ

అమలాపురం కలెక్టరేట్, పట్టణం: అమలాపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టరేట్ అధికారులు ఆదివారం తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ఎస్పీ కార్యాలయంలోనూ ఫిర్యాదులు స్వీకరిస్తారని పోలీసు అధికారులు తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అల్లవరం: దేవగుప్తం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రవికుమార్ ఆదివారం తెలిపారు. గృహ, ఆక్వా వినియోగదారులు గమనించి, సహకరించాలని ఆదివారం కోరారు.

మొక్కల పెంపకం ఏమిటిది..?

మండలంలోని పల్లంలో వంతెన పక్కన ముళ్ల మొక్కలు ఏపుగా పెరిగాయి. వంతెన పక్కన అవి పెద్దగా పెరగడంతో రక్షణగోడ పాడయ్యేలా ఉందని పలువురు అంటున్నారు. అధికారులు స్పందించి ఇక్కడి తుప్పలు తొలగించాలని కోరుతున్నారు. సర్పంచి వీరబాబ్జిని అడుగగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

గుంతలమయం ఎలా వెళ్లేది..!

అమలాపురం మండలం కామనగరువు ప్రధాన రహదారి నుంచి కరక్కాయపేట వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. ఈ దారికి కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా దీనిని బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యను సర్పంచి నక్కా అరుణకుమారి దృష్టికి తీసుకెళ్లగా రహదారికి మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అయ్యో వాహనం హతవిధీ..

అమలాపురం మండలం సవరప్పాలెం నుంచి సమనస వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల వర్షాలకు బురదమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత అయిదేళ్ల కాలంలో కనీస మరమ్మతులకు నోచుకోని ఈ దారి సమస్యకు మోక్షం కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావును వివరణ కోరగా రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పర్యాటకులకు అందుబాటులోకి శౌచాలయం

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని ప్రధాన పర్యాటక ప్రదేశం రాజీవ్ రివర్ బీచ్‌లోని జీసస్ విగ్రహం వెనుక పూర్తి స్థాయిలో బాగుచేసి అందుబాటులోకి తీసుకురాకుండా వదిలేసిన మరుగుదొడ్డి, మూత్రశాలలపై 'అలంకార ప్రాయం.. అసౌకర్యం' శీర్షికతో 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. మున్సిపల్ కమిషనర్ ఖండవిల్లి రామకృష్ణ ఆదివారం ఉదయం మరుగుదొడ్డి, మూత్రశాలల తలుపులు తెరిపించి, మరమ్మతులను పరిశీలించారు. సందర్శకుల అవసరాల కోసం తెరిచిఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈనాడు కథనానికి స్పందన

రాజీవ్‌బీచ్‌లో మరమ్మతులను పరిశీలిస్తున్న కమిషనర్

పైపులైను బాగైంది...

లీకేజీని అరికడుతున్న సిబ్బంది

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి పంచాయతీ అమ్మన్నఅగ్రహారం వద్ద చల్లపల్లి ప్రధాన ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి ప్రాజెక్టు పైపు లీకవుతోంది. దీంతో సన్నవిల్లి, గొల్లవిల్లి, ఉప్పలగుప్తం, మునిపల్లి గ్రామాలకు ఆదివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మరమ్మతులు పూర్తిచేసి సోమవారం ఉదయం సరఫరా పునరుద్ధరిస్తామని ఏఈ సురేష్ ఆదివారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ఇసుకపట్ల శివశంకరరావు (పాత చిత్రం)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పల్లంకుర్రు శివారు లైన్‌పేటకు చెందిన ఇసుకపట్ల శివశంకరరావు(36) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని అమలాపురం పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై అప్పారావు ఆదివారం తెలిపారు. వివరాల ప్రకారం.. అమలాపురంలోని ఎర్రవంతెన రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అతన్ని కారు ఢీకొట్టింది. ఘటనలో గాయపడిన శివశంకరరావును కిమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించి మృతి చెందాడని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టరు స్వాధీనం

కాట్రేనికోన: మండలంలోని గచ్చకాయలపోర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును ఆదివారం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అవినాష్ తెలిపారు. కేసు నమోదు చేసి తహసీల్దారుకు అప్పగిస్తామన్నారు.

అంతర్జాతీయ సెమినార్‌లో డీఈఈ

బెంగళూరులో కంపెనీ ప్రతినిధులతో అన్నం రాంబాబు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక విధానాలపై బెంగళూరులో జరిగిన చర్చలో ఆదివారం తాను పాల్గొన్నానని అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి పీఆర్‌డీఈఈ అన్నం రాంబాబు తెలిపారు. వంతెనల నిర్మాణంపై అంతర్జాతీయ సెమినార్‌లో చర్చలో పాల్గొనే అవకాశం తనకు లభించిందన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారన్నారు.

బహుమతి అందుకుంటున్న సురేంద్ర, భావనసృజన

సృజనాత్మక కళకు బహుమతులు

యానాం, న్యూస్‌టుడే: కోనసీమకు చెందిన క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ సంస్థ తొమ్మిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి సృజనాత్మక కళల పోటీలు నిర్వహించింది. యానాం రీజెన్సీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు డి.సురేంద్ర, కె.భావనసృజన ప్రత్యేక బహుమతి గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు తెలిపారు. కాకినాడ న్యూ సెంచరీ విద్యాలయంలో ఆదివారం విద్యార్థులు, శిక్షణ ఉపాధ్యాయిని పి.ప్రశాంతి బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. కొబ్బరి కాయలు, చిప్పలను చక్కగా చెక్కి ఆకర్షణీయ బొమ్మలు తయారుచేసి బహుమతి సాధించారన్నారు.

నడకతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండొచ్చు

అమలాపురం పట్టణం: నడవడం ద్వారా ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని, గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నంలో వాక్‌థాన్ నిర్వహించడం అభినందనీయమని డీఎస్పీ టీఎస్ ఆర్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ఎండీ కె.రవికిరణ్ వర్మ ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ దంగేటి గురుకిరణ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడారు. వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఆసుపత్రి వరకు నడక పోటీ నిర్వహించి ధ్రువపత్రాలు అందజేశారు. నరసింహారావు, బోణం సత్యవరప్రసాద్, షకీలా, వాకర్స్ హెల్త్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గొల్లగూడెం బైపాస్ రోడ్డులో ప్రదర్శనగా..

దాడికి పాల్పడిన ఇద్దరికి రిమాండు

యానాం, న్యూస్‌టుడే: అతిగా మద్యం తాగి 216 జాతీయ రహదారిలోని మద్యం దుకాణం వద్ద శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఇతరులపై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను మెట్టకూరుకు చెందిన పీఎన్ విజయ్ ఫిర్యాదు మేరకు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రభాకరరావు తెలిపారు. నిందితులైన కాకినాడ జగన్నాధపురానికి చెందిన ఆలమండ వినోద్‌కుమార్, పాలెపు మణికంఠలను ఆదివారం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా 12 రోజుల రిమాండ్ విధించారు.

సర్టిఫికెట్ పడిపోయినది

వరదా కనకదుర్గ కుమార్, S/o సత్యనారాయణమూర్తి, దుడ్డివారి అగ్రహారం, అమలాపురం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా. నా యొక్క ఒరిజినల్ B.Ed. సర్టిఫికెట్ dt.3-7-2024న ఇంటి నుండి జెరాక్స్ కొరకు వెళ్లుచుండగా సైకిల్‌కు తగిలించిన ప్లాస్టిక్ కవర్ మార్గమధ్యలో పడిపోయినది. B.Ed. రిజిస్టర్ నెం. 155029209039. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియపరచగలరు.

సెల్: 93967 53334

ఇదెన్నడు పూర్తవుతుందో..?

కాట్రేనికోన, న్యూస్‌టుడే: దొంతికుర్రులో చేపట్టిన గ్రామ సచివాలయ నిర్మాణం నత్తనడకన సాగుతోందని పలువురు వాపోతున్నారు. ఇక్కడ చేపట్టిన నిర్మాణం సుమారు మూడేళ్ల నుంచి పూర్తికావడం లేదు. ప్రస్తుతం సచివాలయ కార్యకలాపాలను మర్లచెరువులోని టూటా భవనంలో నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి ఈ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నారు. దీనిపై మండల జేఈ ఫకీర్‌ను అడుగగా బిల్లుల కొరత కారణంగా నిర్మాణం నిలిచిందన్నారు. వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు.

నిర్మాణం.. నివ్వెరపోయేలా జనం

పునాదిలో తుప్పలు

శిథిల ఇంటిలో కేంద్రం నిర్వహణ

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరు అగ్రహారంలో నిర్మాణంలో నిలిచిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని త్వరిగతిన పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. రెండేళ్ల క్రితం చేపట్టి నిర్మాణం పునాది దశలోనే నిలిచింది. పునాదిలో తుప్పలు ఏపుగా పెరిగాయి. దాంతో ఈ కేంద్రాన్ని సమీపంలోని ఓ పెంకుటింటిలో కొనసాగిస్తున్నారు. పైకప్పు శిథిలస్థితికి చేరడంతో వర్షం కురవడకుండా తాత్కాలికంగా బరకాలు కప్పారు. ఈదురుగాలులొస్తే ప్రమాదకరమే. కూటమి ప్రభుత్వంలోనైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు. సెక్టార్ సూపర్‌వైజర్ తులసీకుమారిని అడుగగా భవన నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

చిన్నారులపై చిన్నచూపేల..



ఈ చిత్రంలో కనిపిస్తున్నది అమలాపురం మండలం సమననలోని అంగన్‌వాడీ కేంద్రం మరుగుదొడ్డ దుస్థితి. చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో పాటు ఎటువైపు నుంచి ఏ కీటకం వస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి మరుగుదొడ్డను బాగు చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో చిన్నారులతోపాటు అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సీడీపీవో కుమారిని వివరణ కోరగా అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్కడ మరుగుదొడ్డ విషయంలో సమస్యఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పదవీవిరమణ శుభాకాంక్షలు

36 సంవత్సరాలు విద్యారంగంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది కుటుంబ ఉన్నతికి కృషి చేసి, నేడు పదవీవిరమణ చేస్తున్న

శ్రీ కాశి వీరవెంకట సత్యనారాయణ గారికి

ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.

శ్రీ కాశి వీరవెంకట సత్యనారాయణ గారు

డ్రాయింగ్, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, కందికుప్ప

శ్రీ కాశి వెంకట్రావు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల, ఫ్లస్

భార్య: కాశి వెంకట రాజకుమారి

కుమారుడు: కాశి శ్రీరామ్‌కుమార్ Sensacore Managing Director

కోడలు: గంగారాజేశ్వరి

మనుమడు: శ్రీధన్‌విన్

మనుమరాలు: నిహాశ్రీ

కుమారుడు: కాశి శ్రీకాంత్, M.Tech., Town Planner CRDA, VJWD

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

ఎట్టకేలకు మురుగు సమస్య పరిష్కారం

బండారువారి వీధిలో పూడిక తొలగిస్తున్న కార్మికులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలో 28వ వార్డు బండారు వారి వీధిలోని ప్రధాన కాలువలో మురుగు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ప్రధాన కాలువలో ఏళ్లతరబడి పేరుకుపోయిన మురుగును క్రేన్‌తో కార్మికులు ఆదివారం తొలగించారు. వార్డుల్లో మురుగు కాలువలు శుభ్రం చేయట్లేదని ఇటీవల జరిగిన పురపాలక కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లంతా ఏకరువు పెట్టడంతో ప్రక్షాళన మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

ధనమ్మతల్లికి ప్రత్యేక పూజలు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం కేదార్లంక శివారులో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం ధనమ్మమర్రికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమలాపురం, కొత్త పేట, రావులపాలెం, మండపేట, అయినవిల్లి, తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. చీరలు, గాజులు, రవికెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన షెడ్లలో వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. అంగర పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ 10 గం॥ నుంచి మ॥ ఒంటి గంట వరకు

ద్రాక్షారామ: 80085 74192, ద్వారపూడి: 91543 96553

సమస్య: పామర్రులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా తిరుగుతూ ప్రజల్ని భయపెడుతున్నాయి. మీదకొచ్చి కరిచేస్తున్నాయి. లేగదూడలను గాయపరుస్తున్నాయి. - కె.తాతబ్బాయి, పామర్రు

సమాధానం: ఉన్నతాధికారులకు తెలియపరిచి వారి అనుమతితో కుప్పలను పట్టించడానికి చర్యలు తీసుకుంటాం. - ఎం.సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే పామర్రు

దీపాలు వెలగక ఇబ్బందులు

సమస్య: జేగురుపాడు నుంచి మెర్నిపాడు గ్రామానికి వచ్చే ప్రారంభంలో విద్యుత్తు దీపాలు సరిగా వెలగక రాత్రి సమయంలో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - రామాంజనేయులు, మెర్నిపాడు

సమాధానం: ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని దీపాలు దెబ్బతిన్నాయి. అక్కడ పరిశీలించి సోమవారం సాయంత్రానికి సమస్యను పరిష్కరిస్తాం. - వర్మ, పంచాయతీ కార్యదర్శి

డ్రైనేజీల్లోనే చెత్త

సమస్య: తాపేశ్వరం ప్రధాన రహదారికి చేర్చి ఉన్న డ్రైనేజీలో స్థానికులు చెత్తాచెదారం వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - కె.కుమారస్వామి, తాపేశ్వరం

సమాధానం: డ్రైనేజీలను శుభ్రం చేశాం. అందులో చెత్తాచెదారం వేయకుండా స్థానికులకు అవగాహన కల్పిస్తాం. - శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, తాపేశ్వరం

- న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

చెత్త తొలగించారు..

ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలం ద్వారపూడి పంచాయతీ పరిధి దూళ్ల సంత వీధిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉండటంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమ్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల వివి.రమణ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టి చెత్త తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

స్పందనకు పందనం

మరమ్మతులు చేశారు..

ఈనాడు కథనానికి స్పందన

ద్వారపూడి: జడ్.మేడపాడు పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంకు వీధిలో వీధి దీపాలు వెలగక ప్రజలు రాత్రివేళ పడుతున్న ఇబ్బందులపై 27న ఈనాడులో వార్త ప్రచురితం కావడంతో పంచాయతీ కార్యదర్శి వి.అమర్‌నాథ్‌చౌదరి స్పందించారు. వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

కేశవస్వామి ఆలయ ఈవోగా రమణమూర్తి

ఆత్రేయపురం: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయ ఈవోగా బీవీ రమణమూర్తి నియమితులయ్యారు. ఈయన రాజమహేంద్రవరం ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయం ఈవోగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఈవో కృష్ణ చైతన్య కపిలేశ్వరపురం అగస్తేశ్వర స్వామి, వేణుగోపాలస్వామి వార్ల దేవస్థానం ఈవోగా నియమితులయ్యారు.

తాగే నీరు సురక్షితమేనా?

గ్రామాల్లో నమూనాల సేకరణ ● నివేదికల ఆధారంగా చర్యలు

ఊడిమూడిలో నీటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పామర్రు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులుగా విస్తారంగా వర్షాలు కురిశాయి. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో ఇప్పటికీ రోజూ ఏదో ప్రాంతంలో వర్షం కురుస్తూనే ఉంది. దీని వల్ల పలు ప్రాంతాల్లో తాగునీరు కలుషితమవుతోంది. ఈ నీరు తాగడం వల్ల ప్రజలు అతిసారం, తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. వసతి గృహాల్లో సైతం విద్యార్థులు కలుషిత నీరు తాగి డయేరియా బారిన పడిన సంఘటనలు ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తాగునీటి సరఫరా వనరులు, ప్రైవేటు శుద్ధజల కేంద్రాల్లో నీటి పరీక్షలు (బ్యాక్ లాజికల్ కంటామినేషన్) చేపట్టారు.

పూర్తికాని జలజీవన్

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో ఈ పట్టణాలతోపాటు గ్రామీణ మండలాలు, కె.గంగవరం, కాజులూరు, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలున్నాయి. చాలాచోట్ల జలజీవన్ మిషన్ పనులు పూర్తి కాలేదు. ఇంటింటికీ కొళాయి పనులు సా...గుతున్నాయి. గొట్టాలు లీకేజీ కావడం, మురుగు పారే కాలువల్లో తాగునీరు కలిసి కలుషితమవుతోంది. ఇటీవల కె.గంగవరం, రాయవరం, కపిలేశ్వరపురం తదితర చోట్ల పలు డయేరియా కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ తరహా కేసుల ఓపీ పెరిగింది. ఆయా గ్రామాల్లో వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహించారు.

మండలాల వారీగా వివరాలివి..

మండలం	పంచాయతీలు	కుటుంబాలు	నీటి పథకాలు	పాఠశాలలు	ప్రైవేటు ప్లాంట్లు
మండపేట	12	21,859	10	67	23
రాయవరం	12	16,279	9	46	18
కపిలేశ్వరపురం	19	17,786	15	51	21
రామచంద్రపురం	25	16,064	21	84	36
కె.గంగవరం	26	15,232	20	76	36

కిట్లతో పరీక్షలు ఇలా..

పంచాయతీలకు జలజీవన్ మిషన్ ప్రాజెక్ట కింద ఇప్పటికే నీటి పరీక్షల కిట్లు ఇచ్చారు. వీటితో పది రకాల పరీక్షలు నిర్వహించొచ్చు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో తాగునీటిని సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకులు, సమగ్ర రక్షిత నీటి పథకాల్లో నీటిని పరీక్షిస్తున్నారు. ప్రైవేటు శుద్ధజల కేంద్రాల్లో కూడా నీటి నమూనాలు సేకరిస్తున్నారు. వీటిని కిట్ల ద్వారా పరీక్షించి బాగా ఉన్నాయని నిర్ధారణకు వస్తేనే ఆ నీటిని ప్రజలకు అందించడానికి అనుమతి ఇస్తున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను కూడా బ్లీచింగ్‌తో శుభ్రం చేయిస్తున్నారు. క్లోరినేషన్ చేసిన నీటినే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అనుమానం ఉన్న నీటి నమూనాలను రావులపాలెంలోని పరీక్షల కేంద్రానికి పంపిస్తున్నారు. అక్కడి నుంచి ఒకరోజు వ్యవధిలోనే ఫలితాలు తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమిస్తున్నారు.

నిరంతరం పరీక్షలు చేస్తాం

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో అన్ని గ్రామ పంచాయతీలకు నీటి పరీక్షల కిట్లు అందించాం. పరీక్షలు చేయడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. కొన్నిచోట్ల పరీక్షలు అంతంత మాత్రంగా జరుగుతున్నాయి. ప్రతి నెలా గ్రామాల నుంచి తాగునీటి నమూనాలు సేకరించి మేము కూడా తనిఖీ చేస్తున్నాం. పాఠశాలల్లో విద్యార్థులు తాగే నీటిని కూడా పరీక్షించడానికి చర్యలు చేపట్టాం. - రామకృష్ణ, ఏఈఈ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, కె.గంగవరం

అర్జీల స్వీకరణ నేడు

అమలాపురం కలెక్టరేట్,

పట్టణం: అమలాపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టరేట్ అధికారులు ఆదివారం తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ఎస్పీ కార్యాలయంలోనూ ఫిర్యాదులు స్వీకరిస్తారని పోలీసు అధికారులు తెలిపారు.

తాపేశ్వరంలో దంత వైద్య శిబిరం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జీఎస్ఎల్ ఆసుపత్రి సౌజన్యంతో తాపేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మెగా దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెదేపా గ్రామ కమిటీ సభ్యుడు చుక్కున సుబ్బరాజు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బాలుడి వైద్యానికి ఆర్థికసాయం

పామర్రు: కె.గంగవరం మండలం శివల గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థి ఆకాశ్ నాలుగు రోజుల కిందట 33 కేవీ లైను విద్యుత్ తీగ తగలడంతో ఒళ్లంతా కాలిన గాయాలు కావడంతో రాజమహేంద్రవరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి తల్లి దండ్రులు మోర్త నాగరాజు, దివ్య ఇటుక బట్టీల్లో పనిచేస్తుంటారు. పేద కుటుంబం కావడంతో స్థానిక వైద్యుడు చీకట్ల శ్రీరామమూర్తి ఆదివారం ఐదువేల రూపాయల సాయం అందించారు.

చిన్న వయసు... పెద్ద మనసు

రాయవరం, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు తాను దాచుకున్న రూ.15 వేల నగదు అందించి రాయవరం మండలం లొల్ల గ్రామానికి చెందిన ఒకటో తరగతి విద్యార్థి పోతుల కిశాంత్‌భాను పెద్దమనసు చాటుకున్నాడు. తండ్రి శ్రీనివాస్‌తో కలసి మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కును అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు సర్పంచి చాట్రాతి జానకీరాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు వైట్ల సతీష్, తెదేపా నాయకుడు సుంకవిల్లి గంగరాజు తదితరులు చిన్నారిని అభినందించారు.

ఎమ్మెల్యేకు నగదు అందజేస్తున్న చిన్నారి కిశాంత్‌భాను

పౌష్టికాహారంతో ఆరోగ్యం: మంత్రి

కాజులూరు, న్యూస్‌టుడే: పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం గొల్లపాలెంలో పీఎస్ఎన్ మూర్తి కళాశాలలో గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు ఎంవీవీ జగన్‌మోహన్, ఎస్.రత్నమౌనిక, అభిలాష్, పి.శ్రావ్య తదితరులు రోగులకు నేత్ర, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గొల్లపాలెం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 500 మంది రోగులు వచ్చారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు చుంద్రు వీర్రాజుచౌదరి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

చెత్త నిర్వహణపై అవగాహన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం హసనబాదలో గ్రామస్థులకు పొడి చెత్త, తడి చెత్త గురించి అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పసుపు, ఎరుపు రంగు డబ్బాల్లో వేర్వేరుగా తడి, పొడి చెత్త వేసి ఉంచాలని, ఇంటికి వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులతో వీధులను శుభ్రం చేయించారు. కార్మికులకు బీమా చేయించినట్లు సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు తెలిపారు.

రెండు నెలలుగా చీకట్లే..

ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద అంధకారం నెలకొంది. గత రెండు నెలలుగా ఇక్కడ వీధి దీపాలు వెలగకున్నా పంచాయతీ పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. చీకటి కారణంగా ఇటీవల సప్తగోదావరి నదిలో స్నానానికి దిగిన వారు జారిపడిపోయారని, అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జగలేదని వారంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ద్రాక్షారామ

రొడ్డును కప్పేస్తున్నాయ్..!

రామచంద్రపురం పట్టణం పెద్ద వంతెన నుంచి వెల్ల గ్రామం వెళ్లే రోడ్డును పిచ్చి మొక్కలు కప్పివేస్తున్నాయి. వంతెన దిగువ కావడంతో ఎదుట వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఆదివారం వెల్ల కామెర్ల మందుకు అధిక సంఖ్యలో వచ్చే రోగులతోపాటు ఎక్కువ మంది ప్రజలు ఈ రోడ్డుపై నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డుకు రెండు వైపులా చెత్త మొక్కలు పెరిగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై పురపాలక శానిటరీ తనిఖీదారు డేవిడ్‌రాజును వివరణ కోరగా, రామచంద్రపురం-వెల్ల రోడ్డు మొదట్లో శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, రామచంద్రపురం

గ్రామ శివార్లే.. చెత్త కేంద్రాలు

రాయవరం మండలంలో డంపింగ్ యార్డులు లేక రహదారుల వెంబడి చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలోనూ వీధుల నుంచి తరలించిన చెత్తను శివారు ప్రాంతాల్లో రహదారుల చెంతనే పడవేస్తున్నారు. రాయవరం, వి.సావరం, వెదురుపాక గ్రామాల్లో తొలగించిన చెత్త తుల్యభాగ డ్రెయిన్ గట్ల పైనా, సోమేశ్వరం, మాచవరం గ్రామాల్లో చెత్త మండపేట కెనాల్ రహదారి పక్కనే వదిలి వేస్తుండటతో ఆయా ప్రాంతాలు దుర్వాసన భరితంగా మారుతున్నాయి. డంపింగ్ యార్డుల ఏర్పాటు, చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రాయవరం

టేకి ప్రధాన రహదారిపై శునకాలు

కుక్కలతో ఇక్కట్లు

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో వీధికుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వీటి బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. పరిస్థితి దారుణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన విద్యార్థులు, వృద్ధులు, మహిళలు పలువురు కుక్కకాట్లకు గురవుతున్నారు. రోడ్లపై గుంపులుగుంపులుగా తిరుగుతున్న శునకాలతో చిన్నారులు భయకంపితులవుతున్నారు. వీధికుక్కలకు కు.ని. శస్త్రచికిత్సలు చేయించాలని పలువురు కోరుతున్నారు.

గుండె జబ్బుల్లో దంతాలదే కీలకపాత్ర

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: గుండె సంబంధిత జబ్బుల్లో నోటిలోని దంతాలు కీలకపాత్ర వహిస్తాయని ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల వైద్యుడు డా. క్రాంతికుమార్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. చిగుళ్ల వాపు, రక్తం కారడం వంటి సమస్యలున్న వారు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

అంతర్జాతీయ సదస్సులో డీఈఈ

కంపెనీ ప్రతినిధులతో రాంబాబు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక విధానాలపై బెంగళూరులో జరిగిన చర్చలో ఆదివారం తాను పాల్గొన్నానని అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి పీఆర్ డీఈఈ అన్నం రాంబాబు తెలిపారు. వంతెనల నిర్మాణంపై అంతర్జాతీయ సెమినార్‌లో చర్చలో పాల్గొనే అవకాశం తనకు లభించిందన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

అలమూరు, న్యూస్‌టుడే: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అలమూరు మండలం మోదుకూరులోని చుంద్రు శ్రీనివాస్ నియమితులయ్యారు. కొత్త పేట అసోసియేషన్‌లో ఈయన చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గంలో తీసుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు దానంశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

రావులపాలెం పట్టణం: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలో కోటి మొక్కలు నాటడమే లక్ష్యమని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కాళ్లకూరి ప్రవీణ్‌కుమార్ అన్నారు. రావులపాలెంలోని సత్యసాయి సేవా మందిరంలో ఆదివారం మొక్కలు నాటడం, వేదలకు సాయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ మండలాధ్యక్షుడు పులవర్తి గోపాలకృష్ణ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పులవర్తి సూర్యాకాంతం ఛారిట్రబుల్ ట్రస్టు సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ విద్యార్థుల చదువు నిమిత్తం పి.రేఖక రూ.20వేలు, వై.సంతోషి స్వాతిక్ లహరికి ఒక్కొక్కరికి రూ.10వేలు, గెడ్డం గెప్రిక రూ.25వేలు, అంకాలి అత్యూష లక్ష్మీ పూజితలకు రూ.15వేలు చొప్పున ఉపకార వేతనాలుగా అందించారు. వై.సంతోషకు లాప్‌టాప్‌ను ఇచ్చారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

గుంతల్లో ప్రయాణం.. యాతనలో జనం

రాయవరంలో జీఎస్ఎన్ఎల్ ఎక్ఛేంజి వద్ద..

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలో వెదురుపాక ప్రధాన రహదారి గుంతలు పడటంతో రాకపోకలకు ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. తుల్యభాగ డ్రెయిన్ గట్టు అండలు జారిపోతుండటంతో పలుచోట్ల రహదారి దిగబడి ప్రమాదాల నిలయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయమై వాహన చోదకుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అత్యవసర సమయాల్లో వెళ్లే 108 వాహనాలకు ఇక్కట్లు తప్పడం లేదు. శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు పలు జిల్లాల నుంచి వెదురుపాక విజయదుర్గాపీఠానికి భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. కనీసం గుంతలైనా పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వెదురుపాక-రాయవరం ప్రధాన రహదారి

● సోమేశ్వరం-రాజానగరం ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. బీఎస్ఎన్ఎల్ ఎక్ఛేంజి వద్ద భారీగా ఏర్పడిన గుంతల్లో రాకపోకలకు ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు తూతూమంత్రంగా మరమ్మతులు చేయడంతో కొన్నాళ్లకే మళ్లీ సమస్య ఉత్పన్నమైంది. రామచంద్రపురం ర.భ.శాఖ డీఈఈ టి.వెంకటసత్య సూర్యనారాయణరావును వివరణ కోరగా వార్షిక మరమ్మతు నిధులు మంజూరు కాలేదని, దీనికి తోడు వర్షాలతో మరమ్మతులకు అటకం ఏర్పడిందన్నారు. వారం రోజుల్లో తాత్కాలిక మరమ్మతులు చేయిస్తామన్నారు.

ఉచిత గ్యాస్.. తగ్గనున్న వంటింటి భారం

దీపం పథకంపై గృహిణుల హర్షం

న్యూస్‌టుడే - అంగర, ద్వారపూడి

మహిళలకు వంటింటి భారం తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి రోజున ప్రారంభించనున్నట్లు ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించడంతో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్ ధర రూ.833 ఉండగా, కేంద్ర ప్రభుత్వం రూ.10.62 రాయితీ ఇస్తోంది. ఒక్కో కుటుంబానికి ఏడాదికి సుమారు ఆరు సిలిండర్లు అవసరమవుతాయి. నలుగురు కుటుంబ సభ్యులున్న ఇళ్లలో ఎంత పొదుపుగా వాడినా రెండు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి ఆరు సిలిండర్లు అవసరమవుతాయి. కూటమి ప్రభుత్వం మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుండటంతో ఒక్కో ఇంటికి సగటున రూ.2,433 ఆదా అవుతుంది.

గ్యాస్ వినియోగం ఇలా:

మండపేట నియోజకవర్గంలోని రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల్లో నాలుగు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామ, రామచంద్రపురంలో మూడు కలిపి మొత్తం ఏడు హెచ్‌పీసీఎల్, ఐఓసీ, బీపీసీఎల్ తదితర గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వాటి పరిధిలో 1,47,342 గృహ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు సరాసరి 1.05 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తుంటారు.

ఆర్థిక భారం తగ్గుతుంది..

కూటమి ప్రభుత్వం దీపావళి నుంచి మూడు సిలిండర్లు ఇస్తామని ప్రకటించడం ఆనందంగా ఉంది. దీనివల్ల ఆర్థిక భారం కొంత తగ్గినట్టే. - కోటా దేవి, ద్వారపూడి

సంతోషదాయకం..

చిన్న కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు సరిపోతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ పథకం అమలు చేయనుండటం సంతోషదాయకం. - వి.శ్రీవాణి, గృహిణి, కేశవరం

మరో అవసరం తీరుతుంది..

గ్యాస్ సిలిండర్లకు వినియోగించే నగదు మరో అవసరానికి వాడుకుంటాం. ఏడాదికి సుమారు రూ.2,500 కలిసి వచ్చినట్లే. - పోసుపో బుజ్జి, జడ్.మేడపాడు

కోర్టువారి వేలం ప్రకటన

In the Court of the Senior Civil Judge, Ramachandrapuram

E.P. 55/2018 O.S. 578/2010

బిట్వీన్:

నత్తి కనకిరెడ్డి, S/o గోపాలకృష్ణరెడ్డి, మాధవనగర్, కాకినాడ ... డిక్రీ హోల్డర్

అండ్

షేమమత్స కనకం, తండ్రి: వెంకటరమణ, కుందూరు, కె.గంగవరం మండలం ... జె.డి.ఆర్.

పై నెంబరు గల E.P. గ్రంథంలో జె.డి.ఆర్.కు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిలోని 1/4వ మంత అవిభక్తపు వాటాని శ్రీ కోర్టువారి ఎదుట ది.15-10-2024 తేదీన ఉదయం గం॥ 10.30 నిండలగాయితు వేలం చేయుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున ఆసక్తిగలవారు ఎవరైనా సదరు తేదీన వేలంలో పాల్గొనవచ్చును. వేలంలో పాల్గొనదలచినవారు డి.హెచ్.ఆర్. అడ్వకేట్ గార్ని గాని లేదా కోర్టు అమీనాని గాని సంప్రదించవచ్చును.

వేలం ఆస్తికి షెడ్యూలు

ఇదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కోనసీమ జిల్లా, పామర్రు మండలం, ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రీ, కుందూరు గ్రామం తాలూకు బిబిం: 1: పామర్రు మండలం, కుందూరు గ్రామంలో Ac. 6.31 Cts. ఈ విధముగా...

సబ్ బిబిం నెం. i) రి.సర్వే నెం. 19-1లో పూరా Ac. 2-88 సెంట్లు

సబ్ బ